


ధీఎస్సీ



- రేపటి నుంచి ఆన్‌లైన్ పరీక్షలు ప్రారంభం
- ఉమ్మడి జిల్లాలో ఉపాధ్యాయ ఖాళీలు 2645
- మొత్తం 73,605 దరఖాస్తులు
- 39,997 మంది అభ్యర్థులు
- 23,462 మహిళలు, 16,535 మంది పురుషులు
- పకడ్బందీ చర్యలు చేపట్టిన విద్యా శాఖాధికారులు

కర్నూలు ఎడ్యుకేషన్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): డీఎస్సీ పరీక్షల్లో విజయం సాధించేందుకు అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ఎలాగైనా ఉపాధ్యాయ కొలువు సాధించాలనే పట్టుదలతో ఉన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఉపాధ్యాయ ఖాళీలు మొత్తం 2645 ఉన్నాయి. ఇందులో ఎస్‌జీటీలు 1791 ఖాళీలు కాగా, స్కూల్ అసిస్టెంట్లు 854 పోస్టులు ఖాళీలు ఉన్నాయి. రాష్ట్రంలోనే కర్నూలు జిల్లాలో అత్యధికంగా ఉపాధ్యాయ ఖాళీల పోస్టులు ఉన్నాయి. ఈ పోస్టుల కోసం ఉమ్మడి కర్నూలు జిల్లాలో 39,997 మంది మెగా డీఎస్సీకి దరఖాస్తులు చేసుకున్నారు. ఒక్కొక్క పోస్టుకు 15.11 మంది అభ్యర్థుల మధ్య పోటీ నెలకొంది. వాస్తవానికి ఉమ్మడి కర్నూలు జిల్లాలో మెగా డీఎస్సీ కోసం 39,997 మంది అభ్యర్థులు 73605 దరఖాస్తులు చేసుకున్నారు. ఒక్కక్క అభ్యర్థి ఒకటి కంటే ఎక్కువ పోస్టులకు దరఖాస్తు చేసుకున్నారు. కర్నూలు జిల్లాలో గతంలో ఎప్పుడూ లేనివిధంగా ఉపాధ్యాయ ఖాళీలు అత్యధికంగా ఉన్నాయి. దీర్ఘకాలికంగా డీఎస్సీ నోటిఫికేషన్ లేకపోవడంతో అభ్యర్థులు ఎంతో కాలంగా ఎదురు చూస్తూ నిరుత్సాహానికి గురయ్యారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వ హయాంలో అత్యధికంగా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తుండటంతో నిరుద్యోగ ఉపాధ్యాయుల్లో ఆనందం వెల్లువిరుస్తుంది. ఈసారైనా ఉపాధ్యాయ పోస్టులను దక్కించుకునేందుకు ఆర్థికంగా భారమైనా, దీర్ఘకాలికంగా కోచింగ్ కేంద్రాల్లో శిక్షణ తీసుకుంటున్నారు. ఈసారి కూటమి ప్రభుత్వం ఆర్థికంగా వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభ్యర్థుల కోసం ప్రభుత్వమే శిక్షణ ఇచ్చి స్టయిఫండ్‌తో పాటు ఉచితంగా మెటీరియల్‌ను పంపిణీ చేసింది. ఇది నిరుద్యోగ ఉపాధ్యాయులను ఎంతో ఊరట ఇచ్చింది.

6వ తేదీ నుంచి 30వ తేదీ వరకు..

ఉమ్మడి కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారులు జూన్ 6 నుంచి 30వ తేదీ వరకు మెగా డీఎస్సీ అభ్యర్థులకు ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈపరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండో సెషన్ పరీక్ష నిర్వహిస్తున్నారు. కర్నూలు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో మెగా డీఎస్సీ పరీక్ష నిర్వహించేందుకు జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్ శాఖాపరంగా పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే అభ్యర్థులు హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసుకుంటున్నారు. హాల్‌టికెట్‌లో ఏమైనా సమస్యలుంటే కూడా సరి చేసుకునే వెసలుబాటును అభ్యర్థులకు రాష్ట్ర విద్యాశాఖ అధికారులు కల్పించారు. హాల్‌టికెట్‌లో ఫొటో లేకపోయినా, ఐడీతో అనుమతి కల్పించారు. అయితే నామినల్ రోల్స్, తప్పులను పరీక్షా కేంద్రం వద్ద సరి చేసుకోవచ్చును. దృష్టి లోపం, చేతుల్లేని వారికి అదనంగా 50 నిమిషాల సమయాన్ని అదనంగా కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. డీఎస్సీ అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

ఎన్నికల హామీలకు వెన్నుపోటు

- వైసీపీ జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్‌రెడ్డి
- కర్నూలులో వైసీపీ శ్రేణుల నిరసన



అధికారికి వినతి పత్రం అందజేస్తున్న వైసీపీ నాయకులు

కర్నూలు న్యూసిటీ, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలకు వెన్నుపోటు పొడించిందని వైసీపీ జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్‌రెడ్డి అన్నారు. సార్వత్రిక ఎన్నికల ఫలితాలు ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా వైసీపీ నాయకులు జిల్లా వ్యాప్తంగా 'వెన్నుపోటు దినం' నిర్వహించారు. కర్నూలు నగరంలో ఆ పార్టీ నాయకులు గౌరీ గోపాల్ ఆసుపత్రి నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వేలాదిమంది వైసీపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు. కలెక్టరేట్ వద్ద జరిగిన నిరసనలో నాయకులు కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్వీ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు సూపర్ సిక్స్ మెనిఫెస్టోను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని ప్రతి వర్గం ఈ ప్రభుత్వ పాలన వల్ల తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ప్రజల హక్కులు, గౌరవ, భవిష్యత్తును కాపాడేందుకు వైసీపీ తరపున కార్యకర్తలు, అభిమానులతో పాటు అందరు కలిసి వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్, కేడీసీసీ మాజీ చైర్‌పర్సన్ ఎస్వీ విజయమనోహరి, గ్రంథాలయ మాజీ చైర్మన్ సుభాష్‌చంద్రబోసు, నాయకులు అహ్మద్ అలీఖాన్, తిరుమలేశ్వరరెడ్డి, మద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

నాలుగో పట్టణ సీఐగా విక్రమసింహ

కర్నూలు క్రైం, జూన్ 4(ఆంధ్రజ్యోతి): నాలుగో పట్టణ సీఐగా విక్రమసింహను నియమిస్తూ డీఐజీ కోయ ప్రవీణ్ బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఉన్న సీఐ మధుసూదన్‌గౌడు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడిన విషయం తెలిసిందే. ఆయన అరెస్టు అయి రిమాండ్‌లో ఉండగా.. పోలీసు అధికారులు ఆ సీఐని సస్పెండ్ చేశారు. ప్రస్తుతం ఆయన స్థానం ఖాళీగా ఉండటంతో వీఆర్‌లో ఉన్న విక్రమసింహను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గురువారం విక్రమసింహ బాధ్యతలు స్వీకరించనున్నారు.

ప్రజలకు జగన్ రెడ్డి వెన్నుపోటు : గౌరు చరిత



వైఎస్ వివేకాను వైఎస్ జగన్, వైఎస్ అవినాశ్ గొడ్డలితో నరుకుతున్నట్లు నిరసనలో ఓ సన్నివేశం

వివరాలు 7లో..

బక్రీద్‌ను శాంతియుతంగా జరుపుకోవాలి

- నిబంధనలు పాటిస్తూ.. పోలీసులకు సహకరించాలి
- ఎస్పీ విక్రాంత్ పాటిల్

కర్నూలు క్రైం, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): ప్రజలందరూ కలిసి మెలిసి శాంతియుతంగా బక్రీద్ పండుగ జరుపుకోవాలని ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. బుధవారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో నగరంలోని వివిధ మతాల పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ ఈ నెల 7వ తేదీన బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. నిబంధనల మేరకు పోలీసులకు సహకరించాలని అన్నారు. కర్నూలు జిల్లా మత సామరస్యానికి ప్రతీకగా కొనసాగుతున్నదని అన్నారు. ఏమైనా సమస్యలుంటే డయల్ 100కిగాని, స్థానిక పోలీసులకు గాని తెలియజేయాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటుచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) హుసేన్‌పీరా, ఇన్‌చార్జి డీఎస్పీ శ్రీనివాసరావు, మత పెద్దలు ఖాజీ మౌలానా షేక్ అబ్దుల్ సలాం, మౌలానా సయ్యద్ జాకీర్ అహ్మద్ రషీద్, సందడి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



మత పెద్దల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ విక్రాంత్ పాటిల్

మహానంది కష్టాలు



- వ్యాపారుల వైపే అధికారుల దృష్టి
- దెబ్బతింటున్న భక్తుల మనోభావాలు
- యాత్రికులను దోచేస్తున్న హోటళ్ల నిర్వాహకులు
- చిరు వ్యాపారులతో తిప్పలు

మహానంది, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): నంద్యాల జిల్లాలో శ్రీశైలం తర్వాత అంతటి ప్రాశస్త్యం కలిగిన శైవక్షేత్రం మహానంది. నిత్యం వేలాది మంది భక్తులతో మహానంది క్షేత్రం కిటకిటలాడుతూ ఉంటుంది. ఇటు ఆదాయంలోనూ, అటు పర్యాటకుల రద్దీలోనూ మహానంది క్షేత్రం గ్రేడ్ వన్ టెంపుల్‌గా నిలిచింది. ఎంతో ఘన చరిత కలిగిన మహానంది ఆలయానికి వచ్చే భక్తులకు మాత్రం ఆశించిన స్థాయిలో సౌకర్యాలు కల్పించడం లేదు. మహానందీశ్వరుడి దర్శనానికి వచ్చే భక్తులకు కష్టాలు మాత్రం తప్పడం లేదు. ఎన్నో ఏళ్ళుగా తిష్ట వేసిన వ్యాపారుల నుంచి భక్తులు దగా పాలవుతున్నారు.



మహానందిలో భక్తులు సామగ్రి భద్రపరిచే గది

సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు అన్నప్రసాదానికి నోచుకోక అష్ట కష్టాలు పడుతున్నారు. ఇదంతా తెలిసిన దేవదాయ శాఖ అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరించడం సర్వత్రా విమర్శలకు దారి తీస్తున్నాయి. ఈ మహాక్షేత్రానికి కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ నుంచే కాక అనంతపురం, కడప, ప్రకాశం తదితర జిల్లాల నుంచి వేలాది మంది భక్తులు తరలివస్తుంటారు. ఏడాదికి రూ.10 కోట్లకు పైగానే ఆదాయం ఉన్నా భక్తులకు మాత్రం కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు ఘోరంగా విఫలమయ్యారు.

నల్లమల అడవికి ఆనుకుని ఆహ్లాదకరమైన వాతావరణంలో పరమశివుడు స్వయంభుగా వెలిశాడు. ఇక్కడ భక్తుల కోరికలు తీర్చే తల్లిగా కామేశ్వరీదేవి అమ్మవారు కొలువై ఉన్నారు. అంతా బాగానే ఉన్నా ఈ క్షేత్రానికి వచ్చే పర్యాటకులను వ్యాపారులు అందినకాడికి దోచుకుంటున్నారు. హోటళ్ల నిర్వాహకులు, చిరు వ్యాపారులతో పాటు కాంట్రాక్టు దక్కించుకున్న మరుగుదొడ్లు, టోల్ గేట్ నిర్వాహకుల దోపిడీకి అడ్డూ అదుపు లేకుండా పోతోంది. టోల్‌గేట్ మొదలుకుని ఆలయ దర్శనం చేసుకుని బయటకు వచ్చేసరికి దోపిడికి గురువుతున్నామని భక్తులు ఆరోపిస్తున్నారు. కోనేరులో స్నానం చేయాలన్నా బలవంతంగా లగేజీ బ్యాగులను కౌంటర్లలో పెట్టించి డబ్బులు వసూలు చేయడంపై భక్తులు ఆవేదనకు గురవుతున్నారు.

శనీశ్వర దర్శనంలోనూ...

మహానంది ఆలయంలో దోపిడీ ఎలా ఉందంటే చివరకు శనీశ్వర స్వామిని దర్శించుకునేందుకు వెళ్తే కూడా డబ్బులు ఇచ్చుకోవాల్సిందే. స్వామివారికి దీపాలు పెట్టాలంటూ బలవంతంగా దీపాలు అంటకట్టి రూ.50 చొప్పున వసూలు చేస్తున్నారు. సాధారణంగా మహానందీశ్వర స్వామిని, కామేశ్వరీ మాతను దర్శించుకున్న అనంతరం చివరగా శనీశ్వర స్వామిని దర్శించుకోవాల్సి ఉంటుంది. భక్తులకు ఇష్టం ఉన్నా లేకపోయినా కచ్చితంగా అక్కడకు వెళ్లేలా బారికేడ్లు పటిష్టంగా

మిగతా 6లో...

టెండర్‌దారుల దోపిడీ

మహానంది దేవస్థానం పరిధిలో మెజార్టీ నిర్వహణ పనులు కాంట్రాక్టర్లకు అప్పగించారు. దీంతో టెండర్లు దక్కించుకున్న వారు అడిగినంత ఇచ్చుకోవాల్సి వస్తోంది. భక్తుల పాదరక్షలు భద్రపరిచే హక్కును మొదలుకుని టెంకాయల కౌంటర్, అభిషేక సామగ్రి, సెల్‌ఫోన్, లగేజీ కౌంటర్, కొబ్బరికాయలు కొట్టే ప్రదేశం, నవగ్రహాల వద్ద దీపాలను విక్రయించుకోవడం ఇలా ఒక్కటేమిటి అన్నిచోట్లా ఎండోమెంట్ అధికారులు టెండర్లు నిర్వహించి ప్రైవేట్ వ్యక్తులకు నిర్వహణ బాధ్యతలు అప్పగించారు. అయితే వీరు అడిగినంత ఇవ్వాల్సిందే. లేకపోతే ఎలాంటి సామగ్రి అప్పగించకుండా యాత్రికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. వారి దోపిడీని నియంత్రించాల్సిన అధికారులు చేతులు ఎత్తేయడంతో టెండర్‌దారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.



మహానందిలో టీటీడీ యాత్రికుల సముదాయ గృహం



ఆలయ ప్రాంగణంలో పూజా సామగ్రి విక్రయించే దుకాణం

ప్రమాదంలో పర్యావరణం

- నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవం

6

ప్రమాదంలో పర్యావరణం..!

నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవం

మానవుడి మనుగడకే గడ్డుకాలమే రాబోతోంది. మనుషుల వక్రబుద్ధి వల్ల తాము కూర్చున్న కొమ్మనే నరుక్కునే మూర్ఖుల్లా వ్యవహరిస్తూ ప్రకృతి విధ్వంసానికి కారకులవుతున్నారు. శాస్త్ర విజ్ఞానం వికసించే కొద్ది పర్యావరణ విధ్వంసం కూడా అదే స్థాయిలోనే పెరుగుతోంది. పర్యావరణ పరిరక్షణ కోసం జ్ఞానవంతులందరూ ప్రకృతిని ప్రేమించి.. ప్రపంచాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా వుంది. దీని కోసం ప్రతిఏటా జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినం ప్రపంచ దేశాలన్నీ ఆనవాయితీగా నిర్వహిస్తున్నాయి. 2011 నుంచి మనదేశంలో ప్రతి ఏటా ఒక నినాదంతో ప్రపంచ పర్యావరణ దినాన్ని జరుపుతున్నారు. ఇందులో భాగంగా 2025 ఏడాదికి సంబంధించి ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయండి (బీట్ ప్లాస్టిక్ పొల్యూషన్) అనే నినాదాన్ని ఎంపిక చేశారు. నేడు ప్రపంచ పర్యావరణ దినం సందర్భంగా 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం.



- మానవుల స్వార్థానికి బలవుతున్న ప్రకృతి
- గాలి, నీరు, వాయు కాలుష్యాల ద్వారా వాతావరణ మార్పులు
- జాగ్రత్తలు లేకుంటే 2050కి భయానక పరిస్థితులు
- ఉమ్మడి జిల్లాలో 3355.02చ.కిమీల విస్తీర్ణంలో మాత్రమే అడవులు
- ప్రకృతికి పెనుభూతంగా మారిన ప్లాస్టిక్
- నిషేధం విధించినా.. ఆచరణ శూన్యం
- కొరవడిన చైతన్యం.. నిద్రావస్థలో యంత్రాంగం



ఆత్మకూరు/ కర్నూలు న్యూసిటీ, జూన్4 (ఆంధ్రజ్యోతి): వాతావరణంలో వివిధ రకాల కాలుష్యాలతో పర్యావరణం వినాశనానికి గురవుతూ వస్తోంది. ప్రత్యేకించి చెప్పాలంటే గాలి, నీరు, వాయు కాలుష్యాల ద్వారా వాతావరణ మార్పులు సంభవించి ప్రకృతి వనరులకు ఆటంకం కలుగుతోంది. మనిషి స్వార్థ తలంపులకు జీవనశైలిని అలవర్చుకునే కొద్ది పర్యావరణ విఘాతం జరుగుతూనే ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్లాస్టిక్ వస్తువుల వాడకంతో చెట్లు, చీమలతో పాటు అన్ని జీవులకు పెనుభూతంగా మారుతోంది. భూమిలో నీటినిల్వలు కనుమరుగయ్యేందుకు కూడా ప్లాస్టిక్ ప్రభావం ఉంటుంది. వివిధ రకాల కాలుష్యాల కారణంగా భూమికి రక్షణ వలయంగా ఉండే ఓజోన్ పొర నానాటికీ ఛిద్రమవుతూ మానవాళిని ముప్పును వాటిల్లిందుకు ప్రమాదంగా మారుతోంది. పరిస్థితి ఇలాగే కొనసాగి, జాగ్రత్తగా లేకుంటే 2050 నాటికి భయానక పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తోందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు.

పర్యావరణ విఘాతంతో ఆరోగ్య సమస్యలు

ప్రపంచ ఆరోగ్య సంస్థ 105 రకాల వ్యాధులను గుర్తిస్తే.. అందులో 85 రకాల వ్యాధులు పర్యావరణ విఘాతంతోనే కలిగినవని నిర్ధారించారు. ఒక్క మనరాష్ట్రంలోనే 20శాతం రోగాలు పర్యావరణ వినాశంతోనే సంభవిస్తున్నారని గణాంక వివరాలు చెబుతున్నాయి.

పర్యావరణ పరిరక్షణకు..

అవసరమైనంత వరకు వాయు, జల, శబ్దకాలుష్యం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఇంధనం, విద్యుత్ పొదుపు చేపట్టాలి. కాలుష్యం ఉత్పన్నమయ్యే వాహనాల వినియోగాన్ని తగ్గించాలి. ఇంధనరహిత వాహనాలైన సైకిళ్లను ఉపయోగించాలి. చెట్లను పెంచతూ.. పచ్చదనం, పరిరక్షణకై ప్రజల్లో అవగాహన కల్పించాలి. అడవుల ప్రాధాన్యతను కూడా వివరించాలి. విద్యార్థి దశ నుంచే విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ కోసం చేపట్టాల్సిన అంశాలను వివరించాల్సిన అవసరం ఎంతైనా వుంది. ప్రభుత్వం సైతం కాలుష్య కారకాలపై ప్రత్యేక దృష్టి సారించి వాటి నివారణకు స్వచ్ఛంద సంస్థ సహకారం తీసుకోవాలి.

పర్యావరణానికి సూచిక పెద్దపులి



పర్యావరణ పిరమిడ్‌లో అగ్రభాగాన పెద్దపులిని సూచికగా అభివర్ణిస్తారు. పెద్దపులి మనుగడ సాగించే ప్రదేశాల్లో పర్యావరణం సమతౌల్యంగా ఉంటుందని నిపుణుల అంచనా. ఎక్కడైతే పెద్దపులి జీవనం సాగిస్తుందో ఆప్రదేశంలో పెద్దపులి ఆహారంగా తీసుకునే గడ్డితినే జంతువుల సంచారం అధికంగా ఉంటుంది. ఎక్కడైతే సమృద్ధిగా వర్షాలు కురిస్తాయో ఆ ప్రదేశంలో అడవులు వృద్ధి చెంది పచ్చికబయళ్లు పరుచుకుపోతాయి. సకాలంలో వర్షాలు కురియడంతో పర్యావరణం సమతౌల్యమై జీవుల మనుగడకు ఎలాంటి ఆటంకం కనిపించదు. ఈరకంగా పెద్దపులి జీవనచక్రాన్ని పరిగణలోకి తీసుకునే ప్రకృతి ప్రేమికులు పెద్దపులిని పర్యావరణ సూచికగా చెబుతారు.

నాడు ప్రశంసలు.. నేడు చేతులెత్తేశారు..

ఆరేళ్ల కిందట ప్లాస్టిక్ వినియోగంపై మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు కఠినంగా వ్యవహరించి సత్ఫలితాలు సాధించారు. నాడు ప్లాస్టిక్ నిషేధాన్ని విజయవంతంగా అమలు చేసి ప్రశంసలు అందుకున్నారు. నేడు అధికార యంత్రాంగం మాత్రం చేతులెత్తేశారు. ఫలితంగా ప్లాస్టిక్ భూతం పంజా విసురుతోంది. కర్నూలులో పాతబస్తీ మొదలుకొని కొత్తబస్టాండ్ వరకు ప్రత్యేకంగా నిషేధిత ప్లాస్టిక్‌ను డంప్‌చేసి విక్రయాలు చేస్తున్నారంటే సిబ్బంది పనితీరు ఎలా ఉందో ఇట్టే అర్థమవుతోంది. నగరం నుంచి ప్రతినెలా రూ.60లక్షల వరకు నిషేధిత ప్లాస్టిక్ విక్రయాలు జరుగుతున్నట్లు అంచనా.

20 మైక్రాన్ల కంటే తక్కువ మందం..

ప్రభుత్వ నిబంధనల ప్రకారం 20 మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ సంచులను ఉత్పత్తి చేయడం, విక్రయించడం, వాడటం నేరం. ప్లాస్టిక్ సంచులను తయారు చేసే ఉత్పత్తి సంస్థల పేరు, చిరునామా, పరిమాణం తప్పని సరిగా ముద్రించాలి. నిబంధనలు ఉల్లంఘించిన ఉత్పత్తి సంస్థలకు జరిమానా విధిస్తారు. అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడంతో వ్యాపారాలు మూడు పువ్వులు ముప్పై ఆరు కాయలుగా విరాజిల్లుతున్నాయి.

ప్రజారోగ్యానికి హాని

పెట్రో రసాయనాల నుంచి నీటిని తయారు చేయడంతో వాటిలో ప్రజారోగ్యానికి హాని కలిగించే టాన్సిస్ అనే రసాయనం ఉన్నట్లు అధ్యయనాలు చెబుతున్నాయి. నిషేధిత ప్లాస్టిక్‌కు నిప్పు పెడితే దాని నుంచి వెలువడే టాక్సిన్స్ పొగ వాయు కాలుష్యం కలిగిస్తోంది. పశువులు వీటిని తినడం వల్ల ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమై వాటి పాలు కలుషితమవుతున్నాయి.

బట్ట, కాగితం, నార సంచులు...

ప్లాస్టిక్ స్థానంలో బట్ట, కాగితం, నార సంచులు, వెదురు బుట్టలు వాడొచ్చు. విక్రయదారులు, వినియోగదారులపై భారీ జరిమానాలు నిర్బంధంగా అమలు చేయాలి. అప్పుడే ప్రజల్లో మార్పు వస్తుంది.

అందరూ భాగం కావాలి

మనిషి అవసరాన్ని మించి అడవులను నరికి వేస్తున్నారు. దీంతో పర్యావరణ వినాశం జరుగుతోంది. ఓజోన్ పొరకు రంధ్రాలు ఏర్పడి సూర్యుడి నుంచి వచ్చే ప్రమాదకరమైన అతినీలలోహిత కిరణాలతో పెనుప్రమాదం పొంచి ఉంది. ప్రతిఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి.

ఉమ్మడి జిల్లాలో 21శాతమే అడవుల విస్తీర్ణం

భూవిస్తీర్ణంలో 33శాతం అడవులు ఉంటేనే పర్యావరణం సమతౌల్యంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అయితే ఉమ్మడి కర్నూలు జిల్లాలో మాత్రం 21శాతం మాత్రమే అడవుల విస్తీర్ణం ఉన్నట్లు అధికారి రికార్డుల ద్వారా తెలుస్తోంది. జిల్లా వ్యాప్తంగా 17,658 చ.కి.మీల విస్తీర్ణం వుండగా అందులో 3355.02చ.కిమీల విస్తీర్ణంలో మాత్రమే అడవులు విస్తరించాయి. ఈ పరిస్థితుల దృష్ట్యా పర్యావరణ పరిరక్షణకు ప్రపంచదేశాలన్నీ కసరత్తు చేస్తున్నాయి.

కొరవడిన నియంత్రణ



పర్యావరణానికి పెనుభూతంగా పరిణమించిన ప్లాస్టిక్‌పై నియంత్రణ కొరవడింది. యథేచ్ఛగా విక్రయాలు విచ్చలవిడిగా వినియోగం సాగుతోంది. నియంత్రించాల్సిన అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో సిబ్బంది కనుసన్నల్లో విక్రయాలు సాగుతున్నట్లు ఆరోపణలున్నాయి. ఉన్నతాధికారులు అడపాదడపా తనిఖీలతో హడావిడి చేస్తున్నారే తప్ప ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవడంలో వైఫల్యం చెందుతున్నారు.

ప్లాస్టిక్‌తో ప్రాణాలకే ముప్పు



ప్లాస్టిక్ వాడకంతో ప్రాణాలకే ముప్పు వాటిల్లుతోంది. మనం తీసుకునే ఆహారంలో మైక్రోప్లాస్టిక్ ఉద్గారాలు చేసి అనారోగ్యాలకు దారితీస్తున్నాయి. ఈకారణంగానే చిన్నవయస్సులోనే వివిధ రకాల జబ్బుల బారిన పడాల్సిన దుస్థితి ఏర్పడుతోంది.
● పద్మావతిబాయి, వృక్షశాస్త్ర అధ్యాపకురాలు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఆత్మకూరు

అప్పుడప్పుడు దాడులు చేసి..



నిషేధిత ప్లాస్టిక్‌ను నియంత్రించేందుకు అధికారులు అప్పుడప్పుడు దాడులు చేస్తూ చేతులు దులుపుకుంటున్నారు. అధికారులు దాడులు చేసిన వెంటనే సంబంధిత ప్రజాప్రతినిధులు ఫోన్ చేసిన మావాళ్లవే వదిలేయండని ఆదేశాలు జారీచేస్తున్నారు. ప్రస్తుతానికి నగరాల్లో ఎక్కువ శాతం ప్లాస్టిక్‌వైపే మొగ్గు చూపుతున్నారు.
ఎం.శ్రీహర్ష, కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు



దాడులు చేస్తూనే ఉన్నాం



నగరంలో ప్లాస్టిక్‌పై నిత్యం దాడులు చేస్తూనే ఉన్నాం. నగరపాలక సంస్థ పరిధి కాకుండా చుట్టుపక్కల గ్రామాల్లో ప్లాస్టిక్ గోడౌన్లను ఏర్పాటుచేసి రాత్రి సమయాల్లో నగరంలో విక్రయిస్తున్నారు. కాలుష్య నియంత్రణమండలి శాఖతో సంయుక్తంగా దాడులు చేస్తున్నాం.
● కే.విశ్వేశ్వరరెడ్డి, మెడికల్ హెల్త్‌ఆఫీసర్, నగరపాలక సంస్థ, కర్నూలు

జాతీయ స్థాయి పోటీలకు రెండు నాటకాలు ఎంపిక



జగదేకసుందరి సామా నాటకంలో ఒక దృశ్యం (ఫైల్)

కర్నూలు కల్చరల్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): తిరుపతిలోని అభినయ ఆర్ట్స్ థియేటర్ వారు ఈఏడాది సిల్వర్ జూబ్లీ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న పౌరాణిక, చారిత్రక పద్య నాటక పోటీలకు కర్నూలుకు చెందిన రెండు నాటకాలు ఎంపికైనట్లు ఆ సంస్థ అధ్యక్షుడు బీఎన్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూలై 19 నుంచి 27వరకు ఈజాతీయస్థాయి నాటక పోటీలు తిరుపతిలోని మహతి కళాక్షేత్ర ంలో తొమ్మిది రోజులపాటు నిర్వహిస్తున్నారు. విజేతలకు 'హనుమ అవార్డు'తో పాటు నగదు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేయనున్నారు.

టీజీవీ కళాక్షేత్రం కళాకారుల 'జగదేకసుందరి సామా'

నగరంలోని టీజీవీ కళాక్షేత్రం కళాకారుల 'జగదేకసుందరి సామా' నాటకం జాతీయ పోటీలకు ఎంపికైనట్లు టీజీవీ కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య తెలిపారు. ఈమేరకు బుధవారం అభినయ సంస్థ నుంచి ఆహ్వానం అందినట్లు పేర్కొన్నారు. ఈ నాటక పోటీల్లో తమ నాట కం జూలై 20న సాయంత్రం నాలుగు గంటలకు మహతి ఆడిటోరియంలో ప్రదర్శిస్తామన్నారు. ఈ నాటకానికి ప ద్య రచన, దర్శకత్వం పత్తి ఓబులయ్య నిర్వహిస్తున్నారు.

టీజీవీ కల్చరల్ అకాడమీ కళాకారుల 'శ్రీ వేంకటేశ్వర మహత్యం'

నగరంలోని టీజీవీ కల్చరల్ అకాడమీ కళాకారుల 'శ్రీవేంకటేశ్వర మహాత్యం' పౌరాణిక పద్య నాటకం జాతీయ పోటీలకు ఎంపికైనట్లు అకాడమీ అధ్యక్షుడు వీవీ రమణారెడ్డి బుధవారం ఒకప్రకటనలో తెలిపారు. ఈనాటకం జూలై 26న సాయంత్రం 6 గంటలకు తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో ప్రదర్శిస్తామని ఆయన తెలిపారు. శారదా ప్రసన్న రాసిన ఈ నాటకానికి వీవీ రమణారెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. తిరుపతి జాతీయ పోటీలకు ఎంపికైన సందర్భంగా రెండు నాటకాల దర్శకులను, కళాకారులను జిల్లాలోని వివిధ కళాసంస్థల ప్రతినిధులు, నాటకాభి మానులు అభినందించారు.

విద్యార్థులు నైపుణ్యాలు పెంచుకోవాలి

● సెట్కూరు సీఈవో డాక్టర్ వేణుగోపాల్




మాట్లాడుతున్న సెట్కూరు సీఈవో వేణుగోపాల్

కర్నూలు స్పోర్ట్స్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతో పాటు భావ ప్రసార నైపుణ్యాలు పెంచుకోవాలని సెట్కూరు సీఈవో డా.వేణుగోపాల్ అన్నారు. బుధవారం పినాక ఫౌండేషన్ బి.దస్తగిరి, ఐఆర్ఎస్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీలక్ష్మి ఇంగ్లీషు మీడియం పాఠశాలలో 21 రోజుల కెరీర్ పర్సనాలిటీ డెవలప్‌మెంట్ కార్యక్రమాన్ని గత నెల 17 నుంచి నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా సెట్కూరు సీఈవో డా.వేణుగోపాల్ మాట్లాడుతూ యాదగిరి కృషి అభినందనీయమని తెలిపారు. విద్యార్థులనుద్దేశించి ఆయన మాట్లాడారు. భావ ప్రసార నైపుణ్యాలు పెంచుకుంటే అప్పుడే పోటీ ప్రపంచంలో మంచి ఉద్యోగావకాశాలు అందుకోగలుగుతారన్నారు. వార్తా పత్రికలు, ఎంప్లాయిమెంట్ న్యూస్ వంటి వాటిని చదవడం అలవాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధి కల్పన జిల్లా అధికారి సోమ శివారెడ్డి, న్యాయవాది బలరాం పాల్గొన్నారు.

8న ఫుట్‌బాల్ జట్టు ఎంపిక

కర్నూలు స్పోర్ట్స్, జూన్ 4(ఆంధ్రజ్యోతి): డీఎస్ఏ ఔట్‌డోర్ స్టేడియంలో ఈనెల 8న జూనియర్ బాలబాలికలకు జిల్లా స్థాయి ఫుట్‌బాల్ ఎంపిక నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి శ్రీనివాసులు బుధవారం తెలిపారు. 2010-11 సంవత్సరంలో జన్మించిన వారై ఉండాలన్నారు. ఎంపికకు హాజరయ్యే వారు ఆధార్ కార్డు, జనన ధ్రువీకరణ పత్రం, 5 ఫొటోలతో ఎంపికకు హాజరు కావాలని కార్యదర్శి తెలిపారు. వివరాల కోసం 9866211480 నెంబరును సంప్రదించాలని సూచించారు.

వనదేవత క్షోభ



చిత్రకారుడు కోటేష్ తన చేతిపై చిత్రం వేస్తున్న దృశ్యం

ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని నంద్యాలకు చెందిన ప్రముఖ చిత్రకారుడు చింతలపల్లె కోటేష్ చేతిపై ఆక్రాలిక్ పెయింటిగ్స్‌తో వనదేవత క్షోభ చిత్రాన్ని వేశారు. ఈచిత్రంలో ఒక మనిషి తన స్వార్థం కోసం చెట్టును నరకుతుండగా వనదేవత మదనపడుతూ ఓ మానవుడా చెట్లను నరకొద్దురా అని రెండు చేతులు జోడిం చి వేడుకున్నట్లు చిత్రీకరించారు. చెట్లు లేక కరువు తాండవించగా జంతువుల, మనుషుల కళేబరాలు, రాబందులు ఉన్నట్లు, నరికిన, ఎండిపోయిన చెట్లు ఇలా ప్రకృతి వికృతి అయినట్లు, పర్యావరణం బాగుండాలంటే చెట్లు, నీటిని కాపాడుకోవాలని చిత్రంలో చూపించారు.
● నంద్యాల కల్చరల్ (ఆంధ్రజ్యోతి)

గ్లోబల్ డిజిటల్‌లో లీడర్‌గా భారత్

● బ్రిక్స్ సభలో నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి



బ్రిక్స్ సమావేశంలో పాల్గొన్న ఎంపీ బైరెడ్డి శబరి

నంద్యాల రూరల్ జూన్ 4(ఆంధ్రజ్యోతి): ప్రధాని నరేంద్రమోదీ దూరదృష్టితోనే భారత్ గ్లోబల్ డిజిటల్‌లో లీడర్‌గా నిలిచిందని నంద్యాల ఎంపి బైరెడ్డి శబరి అన్నారు. బ్రెజిల్ దేశంలో బ్రెసిలియా నగరంలో జరుగుతున్న 11వ బ్రిక్స్ శిఖరాగ్రసభ పార్లమెంటరీ మహిళా ఫోరానికి ఆమె పాల్గొని నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా శబరి మాట్లాడారు. సమ్మిళిత వృద్ధి స్థిరమైన అభివృద్ధి అంతర్ పార్లమెంటరీ సహకా రాన్ని ప్రోత్సహించడానికి బ్రిక్స్ భాగస్వామ్య దేశాల అధ్యక్ష అధికారులు పార్లమెంటరీ యన్లతో కలసిన ప్రతినిధుల బృందం సమావేశాల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇది ఎంతో మధుర జ్ఞాపకమని అన్నారు.

క్రీడా పాఠశాలకు ఎంపిక

కర్నూలు స్పోర్ట్స్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): డా. వైఎస్సార్ క్రీడా పాఠశాల కడపలో విద్యార్థుల ప్రవేశానికి ఎంపిక నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు తెలిపారు. 4వ తరగతి విద్యార్థులకు వయో పరిమితి 8-10 సంవత్సరాలు, 1.4.2015 నుంచి 31.3.2017 మధ్య జన్మించిన వారై ఉండాలి. అలాగే 5వ తరగతికి 9 నుంచి 11 సంవత్సరాల మధ్య ఉండాలి. 1.4.2014నుంచి 31.3.2016 మధ్య జన్మించిన వారు అర్హులు అన్నారు. జనన ధృవీకరణ పత్రంతో ఎంపికకు హాజరు కావాలన్నారు. జిల్లా స్థాయిలో ప్రతిభ చాటిన అభ్యర్థులు రాష్ట్ర స్థాయి ఎంపికకు పంపిస్తామన్నారు. ఈ నెల 19వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని డీఎస్‌డీవో తెలిపారు. వివరాలకు క్రీడా శాఖ వెబ్‌సైట్‌లో సంప్రదించాలన్నారు.

మహానంది కష్టాలు



టెండర్ ద్వారా ఏర్పాటు చేసిన మరుగుదొడ్లు



మరుగుదొడ్లలో లీక్ అవుతున్న కొళాయిలు

5వపేజీ తరువాయి

ఏర్పాటు చేశారు. ఈ సమయంలో టెండర్‌దారులు భక్తులకు బలవంతంగా దీపాలు అంటకట్టి డబ్బు వసూలు చేయడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

వసతి గృహాలతో అవస్థలు

ఏడాదికి రూ.కోట్లలో ఆదాయం ఉన్నా భక్తులకు సరైన వసతి గృహాలు లేకపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులకు లోనవుతున్నారు. మహానంది దేవస్థానం పరిధిలో తిరుమల తిరుపతి దేవస్థానం నిర్మించిన 28 వసతి గదులు, నాగనంది సదనంలో 10 గదులు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ప్రస్తుతం వీటిలో సామాన్య భక్తులు విశ్రాంతి తీసుకునే పరిస్థితి లేదు. ఏ గదిలో చూసిన తుప్పు పట్టిన తలుపులు, లీకేజీ అవుతున్న కొళాయిలు దర్శనమిస్తున్నాయి. వీటిని చూడగానే భక్తులు మరోమాట మాట్లాడకుండా వెళ్లిపోతున్నారు. రూ.300 నుంచి రూ.400కు లభించే ఈ గదులు సరిగా లేకపోవడంతో భక్తులు సమీపంలోని ప్రైవేట్ లాడ్జిలను ఆశ్రయిస్తున్నారు. దీన్ని ఆసరాగా చేసుకుంటున్న ప్రైవేట్ లాడ్జిల నిర్వాహకులు కూడా దోచేస్తున్నారు. కొన్ని గంటల వ్యవధికే రూ.2వేల నుంచి రూ.3వేల వరకు వసూలు చేస్తున్నారు.

భక్తులకు మెరుగైన సేవలు





మహానంది దేవస్థానానికి వచ్చే భక్తులకు ఎలాంటి అవాంతరాలు లేకుండా చర్యలు తీసుకుంటున్నాం. దేవస్థానం అధికారులు నిర్ణయించిన ధరల ప్రకారమే టెండర్‌దారులు భక్తుల నుంచి రుసుం వసూలు చేస్తున్నారు. ఎవరైనా టెండర్‌దారుడు నిబంధనలకు విరుద్ధంగా భక్తుల నుంచి అధికంగా డబ్బు వసూలు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఇలాంటి వసూళ్లపై యాత్రికులు తమ దృష్టికి తీసుకురావాలి. గతంలో ఇలాంటి సంఘటనలపై ఫిర్యాదులు వస్తే జరిమానాలు కూడా విధించాం. నేరుగా ఆల య కార్యాలయంలో కానీ, ఆలయ పరిధిలో ఏర్పాటు చేసిన స్కానర్ ద్వారా అయినా భక్తులు ఫిర్యాదు చేయవచ్చు. భక్తుల కోసం నూతనంగా 55 వసతి గదులను రూ.10కోట్లతో నిర్మించేందుకు టెండర్ పిలిచాం. త్వరలోనే పనులు ప్రారంభిస్తాం. హోటళ్లు, చిరువ్యాపారులపై నిఘా ఉంచుతాం.
● నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి, ఈవో, మహానంది క్షేత్రం

ప్రజలకు జగన్ రెడ్డి వెన్నుపోటు

- తల్లికి, చెల్లికి వెన్నుపోటు, బాబాయికి గొడ్డలిపోటు
- పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత
- చెన్నమ్మకూడలిలో టీడీపీ నిరసన


మాట్లాడుతున్న ఎమ్మెల్యే గౌరు చరిత


వైఎస్ జగన్, అవినాశ్ మాస్కులు, గొడ్డళ్లతో టీడీపీ శ్రేణులు

కల్లూరు, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలకు వెన్నుపోటు పొడిచిన ఘనత మాజీ సీఎం జగన్‌రెడ్డిదేనని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత అన్నారు. బుధవారం నగరంలోని చెన్నమ్మకూడలిలో కూటమి ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తూ విషం చిమ్ముతున్న వైసీపీ తీరును ఖండిస్తూ నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్‌తో కలిసి నిరసన వ్యక్తంచేశారు.

ఈసందర్భంగా గౌరు చరిత మాట్లాడుతూ ఆస్తి కోసం తల్లికి, చెల్లికి వెన్నుపోటు, సొంత బాబాయికి గొడ్డలి పోటు ఘనత కూడా జగన్‌రెడ్డిదేనని ఎద్దేవా చేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాం లో విధ్వంస, అరాచక పాలనను తిరస్కరించి రాష్ట్రంలో కూటమికి తిరుగులేని మెజా రిటీని అందించారన్నారు. జగన్‌రెడ్డి కూటమి ప్రభుత్వంపై బురద జల్లేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. వైసీపీని ప్రజలు నమ్మే స్థితిలో లేరని గౌరు స్పష్టం చేశారు. వైసీపీ తీరుకు నిరసనగా నగరంలోని చెన్నమ్మకూడలిలో టీడీపీ శేణులు ఎంపీ అవినాష్‌రెడ్డి, మాజీ మంత్రి వైఎస్. వివేకానందరెడ్డి చిత్రపటాలతో వినూత్నంగా నిరసన చేపట్టారు. కార్యక్రమంలో టీడీపీ యువ నాయకుడు గౌరు జనార్దన్ రెడ్డి, కర్నూలు మార్కెట్‌యార్డ్ మాజీ ఛైర్మన్ పెరుగు పురుషోత్తంరెడ్డి, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, బ్రాహ్మణపల్లె నాగిరెడ్డి, ఎన్వీ.రామకృష్ణ, పియూ.మాదన్న టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మేనకోడలిపై అత్యాచారం

- అన్నం పెట్టాక అఘాయిత్యానికి పాల్పడిన వైనం
- పోలీసులను ఆశ్రయించిన బాలిక తల్లిదండ్రులు

ఆదోని రూరల్, జూన్ 4(ఆంధ్రజ్యోతి): ఆదోని మండలం ఇస్వీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓ గ్రామంలో బుధవారం మధ్యాహ్నం దారుణం చోటు చేసుకుంది. మేనకోడలిపై అత్యాచారానికి ఒడిగట్టాడు ఓ దుర్మార్గపు మామ.. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆ బాలిక ఇంటికెళ్లి తన భార్య ఊరికెళ్లింది అన్నం పెట్టమని అడిగాడు. ఆ బాలిక అన్నం పెట్టాక లోపలికి వెళ్లి తాగడానికి నీరు తేవాలని చెప్పాడు. బాలిక నీరు తేవడానికి లోపలికి వెళ్లాక తలుపులు వేసి ఆ బాలిక అరవకుండా నోట్లో బట్ట పెట్టి అత్యాచారం చేశాడు. ఇంతలో ఆ బాలిక తండ్రి ఇంటికి చేరుకుని తలుపులను తోశాడు. ఎంతకీ తలుపులు తెరుచుకోకపోవడంతో చుట్టుపక్క వారి సాయంతో తలుపులను బద్దలు కొట్టి చూడగా అచేతనంగా పడి ఉన్న తన బిడ్డను చూసి, అర్ధనగ్నంగా ఉన్న ఆ కామాంధుడిని పట్టుకునే ప్రయత్నం చేశాడు. ఇంతలో ఆ కామాంధుడు బాలిక తండ్రిపై కత్తితో దాడి చేసి అక్కడి నుంచి పరారయ్యాడు. అనంతరం బాలిక తల్లిదండ్రులు ఇస్వీ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, డీయస్పీ హేమలత, రూరల్ సీఐ సి.నల్లప్ప, ఎస్ఐ నాయక్ ఘటనా స్థలానికి చేరుకుని నిందితుడిని అదుపులోకి తీసుకుని, నిందితుడిపై పోక్సో, రేప్ కేసు నమోదు చేసినట్లు ఇస్వీ ఎస్ఐ తెలిపారు. అనంతరం బాలికను వైద్య పరీక్షల నిమిత్తం రాత్రి 11 గంటల సమయంలో ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

బావిలో పడి బాలుడి మృతి


ధనుష్ (ఫైల్)

దేవనకొండ, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నల్లచెలిమల గ్రామంలో ఓ బాలుడు బావిలోపడి మృతిచెందాడు. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన మేరకు.. వీరేష్, కమల దంపతులకు కుమారుడు ధనుష్(11), కుమార్తె ఉన్నారు. తండ్రి పత్తికొండలోని ఓదుకాణంలో పని చేస్తున్నాడు. తల్లితో పాటు ధనుష్ ఉదయం పొలానికి వెళ్లాడు. తల్లి పొలం పనుల్లో ఉండగా, బాలుడు ధనుష్ పక్క పొలంలోని పిల్లలతో కలిసి సమీపంలోని బావి దగ్గరికి వెళ్లారు. అయితే ధనుష్ అదుపుతప్పి బావిలో పడిపోయాడు. ఎంతసేపటికి బాలుడు కనిపించకపోవడంతో తల్లి చిన్నారులను విచారించగా వారు బావిలోకి దిగినట్లు తెలిపారు. చుట్టుపక్కల వారు బావిలో గాలించి మృత దేహాన్ని బయటకు తీశారు. కుమారుడి మృతితో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగారు.

అప్పుల బాధతో కౌలు రైతు ఆత్మహత్య


వెంకట్రాముడు(ఫైల్)

క్రిష్ణగిరి, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆలంకొండ గ్రామానికి చెందిన కౌలు రైతు తిరుపతి వెంకట్రాముడు (64) ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యు లు, పోలీసుల కథనమ మేరకు.. తన పొలం 15.6 ఎకరాలను ముగ్గురు కొడుకులకు పంచి ఇచ్చాడు. అనంతరం ఏడు ఎకరాల పొలాన్ని కౌలుకు తీసుకొని పంటలు సాగు సాచేశాడు.. నష్టాలు వచ్చి 18లక్షలకు పైగా అప్పుల య్యాయి. అప్పులు తీర్చే మార్గం లేక మంగళవారం రాత్రి ఇంటికి సమీపంలోని కళ్ళం దొడ్డిలో పురుగు మందు తాగాడు. గట్టిగా అరుస్తుంటంతో భార్య పద్మావతి కుటుంబ సభ్యులు, గ్రామస్థుల సహకారంతో డోన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ కోలుకోలేక బుధవారం మృతి చెందాడు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మల్లికార్జున తెలిపారు.

ఉరి వేసుకుని తాపీ మేస్త్రీ..


సంజీవులు(ఫైల్)

వెల్దుర్తి, జూన్ 4(ఆంధ్రజ్యోతి): స్థానిక 15వ వార్డుకు చెందిన తాపీ మేస్త్రీ సంజీవులు(47) బుధవారం ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాల మేరకు.. భార్య కుమారుడు మంగళవారం ఊరికి వెళ్లి బుధవారం సాయంత్రం వచ్చి చూడగా ఉరి వేసుకొని కనిపించాడు. భార్య మల్లీశ్వరి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

ఉరి వేసుకుని మహిళ...

బండి ఆత్మకూరు జూన్ 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పార్నపల్లె గ్రామంలో వరలక్ష్మి(45) అనే మహిళ ఫ్యాన్‌కు ఉరి వేసుకుని మృతి చెందింది. వరలక్ష్మి గత 15 సంవత్సరాలుగా మానసిక వ్యాధితో బాధపడుతున్నది. ఇంట్లో ఫ్యాన్‌కు గతరాత్రి ఉరి వేసుకొని చనిపోయింది. ఉదయం తల్లిదండ్రులు గమనించారు. మృతురాలి తల్లిదండ్రులు రామిరెడ్డి, లక్ష్మీదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ జగన్మోహన్ తెలిపారు.

పోలీసు శాఖకు అల్ట్రాటెక్ డ్రోన్ కెమెరాలు వితరణ

కొలిమిగుండ్ల/నంద్యాల టౌన్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి):


డ్రోన్లు ఇస్తున్న కంపెనీ ప్రతినిధులు

కొలిమిగుండ్ల మండలంలోని ప్రముఖ సిమెంట్ ఉత్పత్తి కంపెనీ అల్ట్రాటెక్ మరోసారి తన ఔదార్యాన్ని ప్రదర్శించింది. నేరాల అదుపునకు కీలకమైన డ్రోన్ కెమెరాలను నంద్యాల జిల్లా పోలీసు శాఖకు విరాళంగా అందజేసింది. ఆ సంస్థ ప్రతినిధులు బుధవారం నంద్యాల ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణాకు రూ.7లక్షల విలువ చేసే 4 డ్రోన్ కెమెరాలను కార్యాలయంలో అందజేశారు. అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడం, ట్రాఫిక్ జామ్ సమస్యలపై నిఘా ఉంచడం, ఈవ్ టీజింగ్, ధర్నాలు, ర్యాలీలు, తిరునాళ్ల సమయంలో నిఘాకు డ్రోన్ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో కొలిమిగుండ్ల సీఐ రమేష్‌బాబు, అల్ట్రాటెక్ ప్రతినిధులు అంజన్‌ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళను కిడ్నాప్ చేసే యత్నం

- గ్రామస్థులు అడ్డుపడటంతో వెనుతిరిగిన కిడ్నాపర్లు

దొర్నిపాడు, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అర్జునాపురం గ్రామా నికి చెందిన అయ్యపు రెడ్డి హేమలతను చిన్నకందుకూరు గ్రామానికి చెందిన నూక నరసింహారెడ్డి, మరి కొందరు కిడ్నాప్ యత్నం చేయగా అత్తామామలు, గ్రామస్థులు అడ్డుకున్నారు. గ్రామా నికి చెందిన అయ్యపురెడ్డి హేమలత గత 15 ఏళ్ల క్రితం భర్త చనిపో వడంతో అత్తామామలు కొండారెడ్డి, తులశమ్మ వద్దనే పిల్లలతో జీవిస్తోంది. స్వగ్రామం చిన్నకందుకూరులో ఆమె తల్లిదండ్రుల ఆస్తి ఉంది. ఈ విషయంలో తలెత్తిన తగాదాను చిన్నకందుకూరు గ్రామానికి చెందిన నూక నరసింహారెడ్డి పంచాయితీ చేసి పరిష్కరించారు. అదే అదునుగా తీసుకొని నూక నరసింహారెడ్డి హేమలతను అసభ్యకరంగా మాట్లాడుతూ కొద్ది రోజులుగా వేధిస్తున్నాడు. బుధవారం నరసింహా రెడ్డి, మరి కొంత మంది అర్జునాపురం గ్రామంలోని హేమలత ఇంటికి కారులో వచ్చి ఆమెను బలవంతంగా తీసుకెళ్లడానికి ప్రయత్నించగా అత్తామామలు, మరిది శ్రీనివాసరెడ్డి అడ్డుపడ్డారు. దీంతో నూక నరసింహారెడ్డి కత్తితో బెదిరించాడు. హేమలత మామ కొండారెడ్డి అడ్డుకోగా ఆయన చేతికి గాయమైంది. ఈలోగా గ్రామస్థులు రావడంతో నిందితులు కారులో పరారయ్యారు. దీంతో స్థానిక పోలీసు స్టేషన్‌లో హేమలత ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు.

హోరాహోరీగా గుర్రపు బండి పోటీలు


పోటీల్లో పరిగెడుతున్న గుర్రపు బండి

మిడుతూరు, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): స్థానిక అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా బుధవారం గుర్రపు బండ్ల పోటీలు హోరాహోరీగా సాగాయి. ఈపోటీలను కాతా రామచంద్రారెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి ప్రారంభించారు. పోటీల్లో తొమ్మిది గుర్రపు బండ్లు పాల్గొన్నాయి. మొదటి బహుమతి వీపనగండ్ల గ్రామానికి చెందిన బడే బాష గుర్రపు బండికి 30 తులాల వెండి, రెండో బహుమతి మిడుతూరుకి చెందిన ముర్తుజావలికి 25తులాల వెండి, మూడవ బహుమతి కోవెలకుంట్లకు చెందిన జ్యోతికి 20 తులాల వెండి అందజేశారు. అలాగే నాలుగో బహుమతి బళ్లారికి చెందిన బాబు 15 తులాల వెండి, ఐదో బహుమతి చాపిరేవులకు చెందిన షేక్ హుశేన్ బాషకి 10 తులాల వెండి, ఆరో బహుమతి బనగానపల్లెకు చెందిన ఖాజకి 5తులాల వెండిని నిర్వాహకులు ఇచ్చారు.

మహిళలను ఆదుకునేలా చర్యలు


మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాషా

కర్నూలు కలెక్టరేట్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న మహిళలను ఆదుకునేలా వ్యవస్థను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రంజిత్ బాషా ఐసీడీఎస్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో మిషన్ శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళల కోసం అమలు చేస్తున్న వన్‌స్టాప్, మహిళా హెల్ప్‌లైన్, నారీ అదాలత్, శక్తి సదన్ తదితర కార్యక్రమాల అమలుపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న మహిళలను ఆదుకునేలా జిల్లా హెడ్ క్వార్టర్‌లోనే కాకుండా డివిజనల్, మండల హెడ్ క్వార్టర్‌లో ఈ వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు. ఇందుకోసం అంగన్‌వాడీ వర్కర్ల సేవలతో పాటు మహిళా పోలీసుల సేవలను కూడా వినియోగించుకోవాలని ఐసీడీఎస్ పీడీని ఆదేశించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకటశేషాద్రి మాట్లాడుతూ వన్‌స్టాప్ సెంటర్ ద్వారా సర్వీసులకు సంబంధించి రిజిస్టర్‌లు కచ్చితంగా మెయింటైన్ చేయాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. పరిహారం కేసులను పెండింగ్‌లో లేకుండా ఎప్పటికప్పుడు కలెక్టర్ కార్యాలయానికి పంపించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ హుశేన్‌పీరా, ఐసీడీఎస్ పీడీ నిర్మల, డీఎంహెచ్‌వో డా.శాంతికళ, సెట్కూరు సీఈవో వేణుగోపాల్, విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్, ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకటశేషాద్రి


అధికారులతో సమీక్షిస్తున్న బి.లీలా వెంకటశేషాద్రి

కర్నూలు లీగల్, జూన్ 4(ఆంధ్రజ్యోతి): మానవ మనుగ డకు పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉం దని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి తెలిపారు. బుధవారం స్థానిక న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో పర్యావరణ పరిరక్షణపై సమీక్ష సమావేశం నిర్వ హించారు. ప్రతిఒక్కరూ పర్యావరణంపై అవగాహన పెంచేందుకు కృషి చేయాలన్నారు. భూమి, నీరు, గాలి కాలుష్యాన్ని తగ్గించడానికి తీసుకోవాల్సిన చర్యలపై ఆయా శాఖల జిల్లా స్థాయి అధికారులతో చర్చించారు. ప్రజలు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని కోరారు. మొక్కలను నాటి వాటిని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్ర బాబు, డీఎంహెచ్‌వో శాంతికళ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ కిషోర్‌రెడ్డి, కర్నూలు ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాణం తీసిన పంటి వైద్యం

నంద్యాల హాస్పిటల్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): నంద్యాలలోని ఓ వైద్యుడి వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో ఓ వ్యక్తి పంటి నొప్పికి వైద్యం చేయించు కోడానికి వెళ్లాడు. చికిత్స వికటించి చనిపోయాడు. పట్టణంలోని ఎస్‌బీఐ కాలనీలో ఉన్న ఎంఆర్ హాస్పిటల్‌లో డా. మాదన్న 3వ వర్ధంతి సందర్భంగా ఉచిత వైద్య శిబిరాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి నంద్యాల పట్టణంలోని జాబిద్ హోటల్స్ యజమాని జాకీర్ పంటినొప్పి చికిత్స కోసం వెళ్లాడు. శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం మరుసటి రోజు రమ్మని డాక్టర్లు చెప్పారు. బుధవారం హాస్పిటల్‌కు వెళ్లిన జాకీర్‌కు వైద్యుడు పన్ను తీసేందుకు అనస్థీషియా ఇంజక్షన్ ఇచ్చినట్లు సమాచారం. తర్వాత ఆకస్మాత్తుగా జాకీర్ కుప్పకూ లాడు. హాస్పిటల్ సిబ్బంది హుటాహుటిన పట్టణంలోని ఎస్‌ఐటీసీ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. జాబిద్ హోటల్స్ యజమాని మరణించడంతో హోటల్స్ సిబ్బంది, బంధువులు ఎంఆర్ హాస్పిటల్ వద్దకు వచ్చి ఆందోళన చేశారు. మృతుడి కూతురు ఎంఆర్ హాస్పిటల్‌లో నర్సుగా పనిచేస్తున్నట్లు సమాచారం. ఈ సంఘటనపై ఎలాంటి ఫిర్యాదు రాలేదని ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు.

షార్ట్ సర్క్యూట్‌తో షాపులు దగ్ధం


బేకరీలో చెలరేగుతున్న మంటలు

ఓర్వకల్లు, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన ఓర్వకల్లులో బుధవారం తెల్లవారుజామున విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో రెండు షాపులు దగ్ధమయ్యాయి. దాదాపు రూ.18 లక్షల నష్టం సంభవించింది. స్థానికులు తెలిపిన వివరాలు.. ఓర్వకల్లు గ్రామానికి చెందిన సునీల్‌కు సంబంధించిన బేకరి షాపులో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయింది. అందులో ఉన్న నాలుగు ఫ్రిజ్‌లు, జిరాక్స్ మిషన్, మరో కంప్యూటర్‌తో పాటు పలు సామగ్రి బూడిదయ్యాయి. రూ.8 లక్షలు నష్టం వాటిల్లింది. అలాగే మంటలు పక్కనున్న శేషఫణి ఎలక్ట్రికల్ షాపునకు వ్యాపించాయి. ఆ షాపులో ఎలక్ట్రికల్ పరికరాలు కాలిపోగా సుమారు రూ.10లక్షల నష్టం వాటిల్లింది. మంటలను ఆర్పేందుకు ఫైరింజన్ వచ్చినా ఫలితం లేకుండా పోయింది. బేకరిలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో గ్యాస్ సిలిండర్ పేలింది. స్థానికులు పోలీసులకు, ఫైరింజన్ సిబ్బందికి సమాచార మిచ్చారు. ఓర్వకల్లు ఎస్ఐ సునీల్ కుమార్, తహసీల్దార్ విద్యాసాగర్‌కు బాధితులు వినతిపత్రం సమర్పించారు.

సారా విక్రేతలకు జరిమానా

వెల్దుర్తి, జూన్ 4(ఆంధ్రజ్యోతి): సారా విక్రయిస్తున్న నలుగురు వ్యక్తులకు జరిమానా విధించినట్లు కోడ మూరు ఎక్సైజ్ సీఐ మంజుల తెలిపారు. ఎక్సైజ్ డీసీ శ్రీదేవి, సూపరింటెండెంట్ సుధీర్‌బాబు ఆదేశాల బుధవారం దాడులు నిర్వహించామన్నారు. మండలంలోని ఎల్.బండ గ్రామానికి చెందిన అయ్యస్వామి, వెల్దుర్తికి చెందిన సుంకులమ్మ, చిట్టెమ్మ, మద్దమ్మ సారా విక్రయిస్తుండగా అదుపులోకి తీసుకుని తహసీల్దార్ చంద్రశేఖర్‌వర్మ ముందు హాజరుపరిచారు. తహసీల్దార్ ఒక్కొక్కరికి రూ.25 వేల చొప్పున జరిమానా విధించారని సీఐ అన్నారు. ఎస్ఐ చంద్రమోహన్ ఉన్నారు.

వైద్య శాఖ బదిలీలపై స్పష్టత

- కమిషనర్ జూమ్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న డీఎంహెచ్‌వో


జూమ్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న డీఎంహెచ్‌వో

కర్నూలు హాస్పిటల్, జూన్ 4 (ఆంధ్ర జ్యోతి): వైద్య ఆరోగ్య శాఖలో సాధారణ బదిలీలపై కమిషనర్, డైరెక్టర్ ఆఫ్ హెల్త్ అధికారులతో బుధవారం మధ్యాహ్నం జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌లో కర్నూలు డీఎంహెచ్‌వో డా.పి. శాంతికళ, కార్యాలయ ఏవో కే.అరుణ పాల్గొన్నారు.

- 3 నుంచి 9 ఏళ్లలోపు జిల్లా కేంద్రంలో పని చేస్తున్న గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘం ఆఫీస్ బ్యారర్ల (మినిస్టీరియల్)లను లోకల్ స్టేషన్‌కు బదిలీ చేయాలి. ఒకవేళ కోరిన స్టేషన్ లేకపోతే కోరిన స్థానాన్ని ఇవ్వాలి.
- గుర్తింపు పొందిన ఆఫీస్ బ్యారర్ల ఉన్న మినిస్టీరియల్ స్టాఫ్ 3 నుంచి 9 సంవత్సరాలు దాటితే బయటి స్టేషన్‌కు వెళ్లాలి.
- ఐదేళ్లు దాటిన మినిస్టీరియల్ స్టాఫ్, పారా మెడికల్ సిబ్బంది, స్టాఫ్ నర్సులు, ఇతర ఉద్యోగులు ఖచ్చితంగా బదిలీ కావాలి.
- ఎంపీహెచ్ఏ (ఫిమేల్) బదిలీలకు సంబంధించి ఆరోగ్య కుటుంబ సంక్షేమ విభాగం కమిషనర్ మార్గదర్శకాలు విడుదల చేశారు. ఐదేళ్లు పూర్తి చేసిన ఉద్యోగులకు తప్పనిసరిగా బదిలీ చేయాలి. 2025 మే 31 నాటికి రెండు సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన వారు మాత్రమే అభ్యర్థన బదిలీలకు అర్హులు.
- బదిలీ కోరుతున్న ఉద్యోగులు ఐదు ప్రాధాన్యత స్థలాలు ఇవ్వాలి. ఒక స్థలానికి ఎక్కువ మంది కోరితే స్టేషన్ సీనియారిటీ ఆధారంగా నిర్ణయం తీసుకోవాలి. ఎవరైనా ఎంపిక చేయకపోతే ఖాళీల ఆధారంగా పోస్టింగ్ ఇవ్వాలి. ప్రతి గ్రామీణ ఆరోగ్య కేంద్రం, హెడ్ క్వార్టర్ సబ్ సెంటర్‌లో కనీసం ఒక ఎంపీహెచ్ఏ (ఫీమేల్) ఉండేలా చూడాలి.

బదిలీలపై గందరగోళం..

వైద్యఆరోగ్య శాఖలో వివిధ క్యాడర్లలోని వైద్యులు, పారామెడికల్, ఇతర విభాగాల ఉద్యోగుల బదిలీలపై గత నెల 31వ తేదీ అర్ధరాత్రి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ నెల 5వ తేదీ బదిలీల దరఖాస్తులకు చివరి తేదీగా ఉంది. కానీ నేటి వరకు ఆర్‌డీ అధికారులు క్లియర్ వెకెన్సీ వివరాలు పంపించారు. కానీ లాంగ్ స్టాండింగ్ వెకెన్సీ ఉద్యోగుల వివరాలు ఇంకా ప్రకటించలేదు. దీంతో బదిలీలు కోరుకునే లాంగ్ స్టాండింగ్ ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. నోటీసు బోర్డులో కూడా ఎలాంటి సమాచారం లేకపోవడం విశేషం. కొత్తగా బదిలీల షెడ్యూల్, రివైజ్డ్ లాంగ్ స్టాండింగ్, క్లియర్ వెకెన్సీ లిస్టు విడుదల చేసి దరఖాస్తుల తేదీ, గ్రీవెన్స్ తేదీని ప్రకటించాలని ఉద్యోగులు కోరుతున్నారు. అయితే గుర్తింపు పొందిన ఉద్యోగ లెటర్ ప్యాడ్‌పై ఉన్న శ్రద్ధ బదిలీ మార్గదర్శకాలు, అధికారులు అలసత్వం బదిలీల అపోహలపై ఎందుకు దృష్టి పెట్టడం లేదని ఉద్యోగులు మండిపడుతున్నారు.







చంద్రబాబుతోనే సుపరిపాలన



అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న టీడీపీ నాయకులు

గూడూరు, జూన్ 4(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో సీఎం చంద్రబాబుతోనే సుపరిపాలన సాధ్యమవుతుందని టీడీపీ పట్టణ అధ్యక్షుడు కె.రామాంజనేయులు, మండల అధ్యక్షుడు జే.సురేష్ అన్నారు. బుధవారం గూడూరు పట్టణంలోని వీరభద్రస్వామి కల్యాణ మండపంలో టీడీపీ గత ఎన్నికల్లో విజయం సాధించిన సందర్భాన్ని పురస్కరించుకుని వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పాతబస్టాండులో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ జగన్ రెడ్డిని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, జగన్ ముఠా చేస్తున్న దుష్ప్రచారాన్ని టీడీపీ నాయకులు, కార్యకర్తలు తిప్పి కొట్టాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు రేమట వెంకటేశ్వర్లు, గుడిపాడు మహేశ్వరరెడ్డి, దానమన్న, పౌలు, కౌన్సిలర్లు రేమట సురేష్, బుడ్డంగలి, కోడుమూరు షాషావలి, ఎల్లయ్య, మండల తెలుగు యువత అధ్యక్షుడు సుమన్‌బాబు, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి నాగప్ప యాదవ్, జిల్లా మైనార్టీ నాయకుడు డా.మన్నన్ బాషా పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యం



మాట్లాడుతున్న మాజీ జడ్పీటీసీ చంద్రశేఖర్

సి.బెళగల్, జూన్ 4(ఆంధ్రజ్యోతి): గత వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యమని మాజీ జడ్పీటీసీ చంద్రశేఖర్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన సి.బెళగల్‌లోని ఎన్టీఆర్ పార్కులో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ఇచ్చిన హామీలన్నీ నేరవేర్చడానికి సిద్ధంగా ఉందన్నారు. ఈ సమావేశంలో మాజీ మండల కన్వీనర్ తిమ్మప్ప, టీడీపీ నాయకుడు బాలాజీ వెంకటేశ్, ఎంపీటీసీ ఈరన్న గౌడు, ధనుంజయుడు, విష్ణు హమాలీ యూనియన్ నాయకుడు భీమన్న పాల్గొన్నారు.

సోమయాజులపల్లెలో ముగిసిన దేవర

ఓర్వకల్లు, జూన్ 4(ఆంధ్రజ్యోతి): మండలంలోని సోమయాజుల పల్లె గ్రామంలో సుంకులమ్మ దేవర బుధవారం వైభవంగా ముగిసింది. ముందు రోజు మహిళలు ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ వేడుకలకు ప్రజాప్రతినిధులు, నాయకులు, బంధుమిత్రులు తరలివచ్చారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఓర్వకల్లు ఎస్‌ఐ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు బందో బస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఆకుల మహేష్, కాకి దేవేంద్ర, శ్రీరామ శ్రీనివాసరెడ్డి, రామ మద్దిలేటి, నాగమల్లేష్, సంజీవ, ప్రతాప్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి: ఏఐవైఎఫ్

కర్నూలు న్యూసిటీ, జూన్ 4(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ శాఖలో వివిధ కేటగిరిలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కే.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. బుధవారం కేకే భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏపీలో విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ, సరఫరా సంస్థల్లో దాదాపు పదివేలకు పైగా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయన్నారు. ఈ క్రమంలో ప్రస్తుతం విద్యుత్ శాఖలో పని చేస్తున్న ఉద్యోగస్తులపై పని భారం పడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ శాఖలోని జన్‌కో, ట్రాన్స్‌కో, ఏస్‌పీడీసీఎల్, సీపీడీసీఎల్, ఈపీడీసీఎల్‌లోని ఏఈ, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, జూనియర్ అసిస్టెంట్ ఇంజనీర్లు, జేఎల్ఎం, ఆఫీస్ సబార్డినేటర్స్ తదితర పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వాలన్నారు. సమావేశంలో నగర కార్యదర్శి బీసన్న, శ్రీకాంత్, అఖిల్ పాల్గొన్నారు.

యోగాతో ఆరోగ్యం

సి.బెళగల్, జూన్ 4(ఆంధ్రజ్యోతి): యోగాతో ఆరోగ్యమని ఎంపీడీఓ రాణెమ్మ అన్నారు. బుధవారం పొలకల్లు పంచాయతీలో సర్పంచు మాదక్క అధ్యక్షతన యోగాంధ్రపై ర్యాలీ నిర్వహించారు. రాణెమ్మ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోజు ఉదయం యోగా చేయాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సునీల్‌రాణి, సచివాలయ సిబ్బంది, టీడీపీ నాయకుడు అమర్ పాల్గొన్నారు.

సారా నిర్మూలనే లక్ష్యం

కర్నూలు అర్బన్, జూన్ 4(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో సారా నిర్మూలనే లక్ష్యమని ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ రాజశేఖర్ గౌడ్ అన్నారు. బుధవారం కల్లూరు మండలంలోని ఎర్రకత్వ తాండాలో నవోదయం-2.0లో భాగంగా గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సారా తాగి అనారోగ్యానికి గురి కావద్దన్నారు. అంతకముందు సీఐ చంద్రహాస్ ఆధ్వర్యంలో సారా స్థావరాలపై విస్తృతంగా దాడులు నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఐ మారుతి ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయాలి



జిల్లా కోఆర్డినేటర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఏఐఎస్ఏ నాయకులు

కర్నూలు ఎడ్యుకేషన్, జూన్ 4(ఆంధ్రజ్యోతి): జిల్లాలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ నూతన గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి, సీట్ల సంఖ్యను పెంచాలని ఆలిండియా స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. బుధవారం స్థానిక కార్యాలయంలో ఏఐఎస్ఏ నాయకులు జిల్లా కోఆర్డినేటర్ ఐ. శ్రీదేవిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఏఐఎస్ఏ రాష్ట్ర కార్యదర్శి ఎ.నాగరాజు, ఉమ్మడి జిల్లా కార్యదర్శి ఎన్.నాగార్జున మాట్లాడుతూ ప్రతి సంవత్సరం 5వ తరగతి నుంచి ఇంటర్ వరకు వేలాది మంది విద్యార్థులు పాఠశాలల్లో చేరేందుకు దరఖా స్తులు చేసుకున్నారని, చాలా మందికి సీట్లు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కోఆర్డినేటర్‌ను కలిసిన వారిలో ఏఐఎస్ఏ నాయకులు ప్రదీప్, బాలు ఉన్నారు.

ప్రజల దృష్టి మళ్లించేందుకే కుట్రలు

● వైసీపీ వెన్నుపోటుకు భయపడేది లేదు
● కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు

కర్నూలు అర్బన్, జూన్ 4(ఆంధ్రజ్యోతి): గత వైసీపీ పాలనలో జరిగిన విధ్వంసం, అరాచకం, దోపిడీ వాటి నుంచి ప్రజల దృష్టిని మరలించేందుకు ఆపార్టీ కుట్రలు పన్నుతోందని, ఈ వెన్నుపోటుకు భయపడేది లేదని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ వెన్ను పోటు నిరసనలకు ఎవరూ భయప డేది లేదన్నారు. జగన్ చేసిన అరాచక, విధ్వంసానికి ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేశారని ఆరోపించారు. వైసీపీ నాయకులను అందరిని కేసుల్లో ఇరికించి జగన్ రెడ్డి లండన్ పారిపోబోతున్నారనే విషయాన్ని వైసీపీ నాయకులు గ్రహించాలని కోరారు. ప్రస్తుతం రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమంపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యా ణ్‌లు ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. వీటిని జగన్ జీర్ణించుకోలేకపోతు న్నారని మండిపడ్డారు. అన్నక్యాంటీన్, మోగా డీఎస్సీ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సబ్ ప్లాన్ నిధులు అన్నింటికి వెన్నుపోట్లు పొడిచి రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసిన వైసీపీ వెన్నుపోటు దినం జరపడం హాస్యాస్పద మన్నారు. కార్పొరేషన్ డైరెక్టర్లు ధరూర్ జేమ్స్, నంద్యాల నాగేంద్ర, పోతురాజు రవీకుమార్, కొంకతి లక్ష్మీనారాయణ, తెలుగు యువత జిల్లా అధ్యక్షులు అబ్బాస్, కార్పొరేటర్ పద్మలతారెడ్డి, సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షులు వి.హనుమంతరావుచౌదరి, నాయకులు నాగరాజుయాదవ్, తిరుపాల్ బాబు, పుల్లయ్యచౌదరి పాల్గొన్నారు.

వెన్నుపోటు అట్టర్ ఫ్లాప్

వైసీపీ చేపట్టిన వెన్నుపోటు దినం కార్యక్రమం అట్టర్ ఫ్లాప్ అయ్యిందని కర్నూలు మండలం సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ధ్వజమెత్తారు. బుధవారం సాయంత్రం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కర్నూలు మండలంకు చెందిన గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడారు. పంచలింగాల సర్పంచ్ క్రిష్ణ మాట్లాడుతూ ముందు ముగినిపోతున్న వైసీపీని కాపాడుకోవాలని కోరారు. మండల టీడీపీ ప్రెసిడెంట్ బుర్రా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సొంత చిన్నానను గొడ్డలితో హత్యచేసిన జగన్ పెద్ద వెన్నుపోటుదారుడిని మండిపడ్డారు. మాజీ సర్పంచ్, సీనియర్ నాయకుడు వేమన్న గౌడ్ ఎ డీవీఎంసీ మెంబర్ మద్దిలేటి, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి, హెచ్‌డీఎస్ మెంబర్ బోయ రామాజనేయులు, జయన్న, శంకర్‌నాయుడు, మద్దిలేటీ, గార్గేయపురం సురేష్ పాల్గొన్నారు.

జగన్‌రెడ్డిది వెన్ను పోటు.. గొడ్డలి పోటు: ఎమ్మెల్యే దస్తగిరి

కర్నూలు రూరల్: ఆస్తి కోసం తల్లిని, చెల్లిని ఇంటి నుంచి గెంటివేసి జగన్‌రెడ్డి మొదట వెన్నుపోటు పొడిచారని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి విమర్శించారు. తర్వాత రాజకీయంగా అడ్డు తొలగించుకునేందుకు తన బాబాయిపైనే గొడ్డలిపోటు వేసిన మహా ఘనుడని ఆరోపించారు. వైసీపీ చేస్తున్న వెన్నుపోటు దినాన్ని ఖండిస్తూ బుధవారం ఎమ్మెల్యే దస్తగిరి ఒక ప్రకటన విడుదల చేశారు. జగన్‌రెడ్డి తాను చేసిన కుంభకోణాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి ధర్నాలంటూ డ్రామాలు ఆడుతున్నారన్నారు. కోడుమూరు నియోజకవర్గంలో వైసీపీ నాయకులని ప్రజలు నమ్మెపరిస్థితిలో లేరని, గూడూరులో నిర్వహించిన ఆ పార్టీ కార్యక్రమానికి ఇతర నియోజకవర్గం నుంచి జనాలను తెచ్చుకునే దౌర్భాగ్యం వైసీపీ నాయకులకు పట్టిందన్నారు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 16,347 టీచర్ పోస్టులను డీఎస్సీ ద్వారా భర్తీ చేసిన ఘనత చంద్రబాబుకే దక్కింద న్నారు. దాదాపు 20వేల కిలో మీటర్లు రోడ్లు బాగుచేసిన ప్రభుత్వం దేశంలో ఏదైన వుందంటే అది ఒక కూటమి ప్రభుత్వమేనని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పేదవారికి పట్టెడు అన్నం పెట్టెందుకు 203 అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసి వారి ఆకలిని తీర్చామన్నారు.

బాబాయ్‌పై గొడ్డలి పోటు ఏమైంది: టీడీపీ

కోడుమూరు: బాబాయ్‌పై గొడ్డలి పోటు వేసి గుండెపోటుగా చిత్రికరించే ప్రయత్నం చేసినప్పుడు జగన్ మోహన్‌రెడ్డికి వెన్నుపోటు గుర్తుకు రాలేదా అంటూ టీడీపీ నాయకులు విమర్శించారు. వైసీపీ నిర్వహించిన వెన్నుపోటు దినాన్ని వ్యతిరేకిస్తూ స్థానిక ఇరిగేషన్ విశ్రాంతి భవనంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు గంగాధర్‌నాయుడు ఆధ్వర్యంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ సీనియర్ నాయకుడు రవీంద్రగౌడ్ మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి ఎంపీగా ఎన్నికై ముఖ్యమంత్రి పదవి ఇవ్వలేదని కాంగ్రెస్‌ను వీడి వైసీపీ ప్రారంభించినప్పుడు వెన్నుపోటు గుర్తుకు రాలేదా? అని అన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో కరోన సమయంలో మాస్కులు లేవు అన్నందుకు ఒక దళిత డాక్టర్‌ను నడిరోడ్డుపై చిత్రహింసలకు గురి చేసి ఆయన చావును చవిచూసినప్పుడు, అలాగే ఒక దళితుడిని చంపి డోర్ డెలివరి చేసినప్పుడు గుర్తుకు రాలేదా? వెన్నుపోటు అని ప్రశ్నించారు. ఇక రాష్ట్రంలో జగన్ పని అయిపోంది. లిక్కర్ స్కాంలో త్వరలో జైలుకు వెళ్లక తప్పదని అన్నారు. టీడీపీ పట్టణ మాజీ అధ్యక్షుడు ఎల్లప్పనాయుడు మాట్లాడుతూ ఆస్తులు ఇవ్వకుండా తల్లి, చెల్లికి వెన్నుపోటు పొడిచిన ఘన చరిత్ర జగన్‌మోహన్‌రెడ్డిది అన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు గోపాల్‌నాయుడు, బడెసాగౌడ్, శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సోమిశెట్టి వెంకటేశ్వర్లు



కోడుమూరులో మాట్లాడుతున్న టీడీపీ నాయకుడు రవీంద్రగౌడ్

ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు: కమిషనర్

కర్నూలు న్యూసిటీ, జూన్ 4(ఆంధ్రజ్యోతి): నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్. రవీంద్రబాబు తెలిపారు. బుధవారం ఎస్ఏపీ క్యాంపులో బైపాస్ రహదారి నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ బళ్లారి చౌరస్తాలో వాహనాల రద్దీని నియంత్రించాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ ఆదేశించారు. ఈ మేరకు ఎస్ఏపీ క్యాంపులో బైపాస్ రహదారి నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. హైదరాబాద్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోకి చేరుకునేలా చర్యలు చేపట్టామన్నారు. దీంతో బళ్లారి చౌరస్తాలో ట్రాఫిక్ తగ్గుతుందన్నారు. రూ.85లక్షలతో ఈ పనులు చేపట్టామని, ఇప్పటికే డబ్ల్యూబీఎం రహదారి పూర్తి అయిందన్నారు. నేటి నుంచి వాహనాల ప్రయాణం మొదలైందన్నారు. అంతకు ముందు కమిషనర్ బుధవారపేట, సి.క్యాంపు రైతుబజార్, అశోక్‌నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. కమిషనర్ వెంట సిటీ ప్లానర్ ప్రదీప్‌కుమార్, ఇన్‌చార్జి ఎస్ఈ శేషసాయి, డీఈఈలు మనోహర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, హార్టికల్చర్ ఏడీ విజయలక్ష్మి, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ అంజాద్ బాషా, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు అనిల్, రమేష్ ఉన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్ రవీంద్రబాబు

మాట నిలబెట్టుకుంటున్న ప్రభుత్వం



విజేతలకు బహుమతులను ప్రదానం చేస్తున్న జనసేన నాయకుడు

కర్నూలు రాజ్‌విహార్ సర్కిల్, జూన్ 4(ఆంధ్రజ్యోతి): ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ఇచ్చిన మాటన కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని జనసేన కర్నూలు నియోజకవర్గ బాధ్యులు షేక్ అర్షద్ అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయిన సందర్భంగా స్థానిక బుధవారపేటలో జనసేన ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులను అందజేశారు. షేక్ అర్షద్ మాట్లాడుతూ వైసీపీ నిరంకుశ పాలన ముగిసి సంవత్సరం అయిందని, దీంతో గత సంవత్సర కాలంగా కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజలు ఎంతో సంతృప్తిగాఉన్నారన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు నరేష్, దేవ దాసు, వీర మహిళలు అనిత, పుష్ప పాల్గొన్నారు. అనంతరం పాణ్యం నియోజకర్గ బాధ్యులు చింతా సురేష్ ఆధ్వర్యంలో నంద్యాల చెక్ పోస్టు కూడలిలో సంబరాలు నిర్వహించారు.

నిధుల మంజూరుపై బార్ అసోసియేషన్ హర్షం

కర్నూలు లీగల్, జూన్ 4(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో న్యాయవాదులు మృతి చెందితే.. వారి కుటుంబాలకు చెల్లించే పరిహారం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయడం పట్ల కర్నూలు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు హరినాథ్ చౌదరి హర్షం వ్యక్తం చేశా రు. బుధవారం స్థానిక బార్ అసోసియేషన్‌లో జరిగిన కార్యక్రమంలో హరినాథ్ చౌదరి మాట్లాడుతూ రాష్ట్రంలో న్యాయవాదుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్. చాంద్‌బాషా మాట్లాడుతూ మ్యాచింగ్ గ్రాంట్స్ రూ.92 లక్షలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తూ జీవో.నెంబర్.202ను జారీ చేయ డం శుభపరిణామమన్నారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజీ కార్యదర్శి రవికాంత్ ప్రసాద్, న్యాయవాది మద్దేష్, న్యాయవాదులు పాల్గొన్నారు.

● రాష్ట్రంలో న్యాయవాదుల సంక్షేమ నిధికి మ్యాచింగ్ గ్రాంట్స్ విడుదల చేయడం పట్ల టీడీపీ లీగల్ సెల్ హర్షం వ్యక్తం చేసింది. రాష్ట్ర టీడీపీ లీగల్ సెల్ నాయకులు దాసెట్టి శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షుడు కేఈ జగదీష్, యనమల శ్రీను, గణేష్ సింగ్‌లు కేక్ కట్ చేసి న్యాయవాదులకు పంపిణీ చేశారు.

● నిధుల విడుదల పట్ల ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపింది. ఐఏఎల్ నాయకులు టీఎస్ రవి కాంత్ ప్రసాద్, కే.రంగనాథ్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

పండ్ల తోటల సాగుకు ముందుకురండి: ఎంపీడీవో

కోడుమూరు రూరల్, జూన్ 4(ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకం కింద పండ్ల తోటల సాగుకు ముందుకు రావాలని ఎంపీడీవో రాముడు కోరారు. మండలంలోని చిల్లబండ గ్రామంలో బుధవారం ఉపాధి పనులు తనిఖీ చేశారు. రాముడు మాట్లాడుతూ కొలతల మేరకు పనులు చేయాలని సూచించారు. ఐదు ఎకరాల పరిమితి వరకు రైతులు పండ్ల తోటలు పెంచడం వలన లాభాలు ఆర్జించవచ్చని సూచించారు. ఉపాధి వేతనాల గురించి శ్రామికులు ప్రశ్నించగా, కేంద్రం నిధులు మంజూరు చేసిందన్నారు. రెండుమూడు రోజుల్లో బ్యాంకు ఖాతాలకు వేతనాలు జమ అవుతాయన్నారు. ఏపీవో మోదీన్‌బాషా, ఈసీ ఉస్మాన్, ఎఫ్ఏ అరుణ్ ఉన్నారు.

నేడు పర్యావరణ దినోత్సవంపై ర్యాలీ

కర్నూలు రాజ్‌విహార్ సర్కిల్, జూన్ 4(ఆంధ్రజ్యోతి): ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నగరంలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఏపీ కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ ఇంజినీర్ పీవీ కిషోర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 8 గంటలకు ర్యాలీ నగరంలోని జడ్పీ కార్యాలయం నుంచీ కలెక్టరేట్ వరకు ఉంటుందని తెలిపారు. ఈ ర్యాలీలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. అనంతరం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో కలెక్టర్ రంజిత్‌బాషా అధ్యక్షతన పర్యావరణ పరిరక్షణపై అవగాహన సదస్సు నిర్వహిస్తామన్నారు. ఇటీవల పర్యావరణ దినో త్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖన పోటీల్లో విజేతలకు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందజేస్తారని తెలిపారు.

విజేతలకు కలెక్టర్ అభినందన



విజేతలకు కప్ అందజేస్తున్న కలెక్టర్ రంజిత్ బాషా

కర్నూలు స్పోర్ట్స్, జూన్ 4(ఆంధ్రజ్యోతి): ఇటీవల ఒంగోలు జిల్లాలో నిర్వహించిన 12వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ పోటీలలో జిల్లాకు చెందిన పవర్ లిఫ్టర్లు విన్నర్లుగా నిలిచి. జూనియర్ విభాగం చాంపియన్‌షిప్ సాధించారు. బుధవారం కలెక్టర్ చాంబరులో కలెక్టర్ పి.రంజిత్ బాషా కప్ అంద జేసి అభినందనలు తెలిపారు. వెంకటలక్ష్మి, విద్య, ధీరజా, భవాని, అఫ్రీద్, అరవింద్, ధనూష్, నవీన్, గురు చిద్విలాస్, వెంకటేష్ నాయుడు పతకాలు సాధించారు. ఇందుకు కృషి చేసిన కోచ్ యూసుఫ్‌బాషా, కార్యదర్శి వేణుగోపాల్‌ను కలెక్టర్ అభినందించారు.

ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

కర్నూలు ఎడ్యుకేషన్, జూన్ 4(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల యజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో డీఈవో శామ్యూల్ పాల్‌ను కలిసి బుధవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్లా, కార్యదర్శి రంగప్ప మాట్లాడుతూ నిర్బంధ విద్యకు పిల్లల హక్కుల చట్టం (ఆర్టీఈ) ద్వారా ఉచి తంగా ప్రైవేటు, కార్పొరేట్ ఎయిడెడ్ విద్యాసంస్థల్లో పేద విద్యార్థులకు 25 శాతం ఉచి తంగా సీట్లు పొందిన విద్యార్థుల తల్లిదండ్రులను ఫీజులు కడితేనే ఉచిత సీట్లు కేటాయి స్తామని, లేకపోతే పాఠశాలల్లో అడ్మిషన్లు ఇవ్వమని యాజమాన్యాలు చెబుతున్నాయని అన్నారు. ఆర్టీఈ చట్టం కింద సీట్లు అలాట్ అయిన ప్రతి విద్యార్థికి అడ్మిషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

రోడ్డు ప్రమాదంలో బాలుడికి తీవ్ర గాయాలు

ఓర్వకల్లు, జూన్ 4(ఆంధ్రజ్యోతి): కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారి-40పై బుధవా రం నన్నూరు బస్‌స్టేజీ వద్ద నన్నూరు గ్రామానికి చెందిన మోహన్(3)ను కారు ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. అతడిని తల్లిదండ్రులు 108 వాహనంలో చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సక్రమంగా రేషన్ అందించాలి

గూడూరు, జూన్ 4(ఆంధ్రజ్యోతి): కార్డుదారులందరికీ రేషన్‌ను సక్రమంగా అందించాలని తహసీల్దార్ రామాంజనేయులు అన్నారు. బుధవారం గూడూరు పట్టణంలోని రేషన్ షాపులను ఆయన తనిఖీ చేశారు. రామాంజనేయులు మాట్లా డుతూ 65 ఏళ్లు పైబడిన వారికి, దివ్యాంగులకు రేషన్‌ను డోర్ డెలివరీ చేయాలన్నారు. ఆయన వెంట రెవెన్యూ అధికారులు ఉన్నారు.

ముగిసిన ఆర్చరీ సమ్మర్ క్యాంప్

కర్నూలు స్పోర్ట్స్, జూన్ 4(ఆంధ్రజ్యోతి): స్థానిక అవుట్‌డోర్ స్టేడియంలో సమ్మర్ ఆర్చరీ కోచింగ్ క్యాంపు బుధవారం ముగిసింది. ముఖ్యఅతిథులుగా ఇండియన్ ఒవర్సీస్ బ్యాంక్ మేనేజర్ భవిత, విశిష్ట అతిథిగా కేజీబీవీ పాఠశాల పీడీ వెంకటలక్ష్మి హాజరయ్యారు. విజేతలుగా నిలిచిన ఆర్చరీ క్రీడాకారులకు అతిథులు మెడల్స్, ప్రశంసాపత్రాలు అందజేశారు. బాలికల విభాగంలో మను, కృష్ణ ప్రియ ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారు. జూనియర్ బాలికల విభాగంలో పూజి, తౌసిఫా, కావ్య ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. మినీస్ విభాగంలో ఇండియన్ రౌండులో ఎస్.వర్షిణి, ఎంకే సాయి హర్షిత రెండు స్థానాలు సాధించారు. సబ్ జూనియర్ బాలికల విభాగంలో పి.కీర్తన, యశ్విత, మహితలు నిలిచారు. సీనియర్ బాలికల విభాగంలో ఏంజెల్, వెన్నెల, సాహితి, జెస్సికాలు నిలిచారు. బాలుర అన్ని విభాగాల్లో వినయ్, అఖిలేశ్వరరెడ్డి, ఉమామహేశ్వరరావు, కే.ఆశీష్, రాథోడ్, ఎంకే ఈశ్వర్, సాత్విక్, ఎండీ ఇమ్రాన్, ఎంకే చాణిక్య, లోహిత్, మహంతి, విజయన్, నందన కృష్ణ, నవనీత్ దేవ మెడల్స్ సాధించారు.

అటుగా వెళ్లడమే అతడి తప్పా..

● రోగి సహాయకుడిని కొట్టిన సెక్యూరిటీ సూపర్‌వైజర్
● ఇదేం దారుణమంటున్న రోగులు, బంధువులు
● పోలీసులను మించిన సెక్యూరిటీ సిబ్బంది
● వైరల్‌గా మారిన వీడియో

కర్నూలు హాస్పిటల్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): ఆస్పత్రికి వచ్చే రోగులు, వారి సహాయకులతో పలువురు ఉద్యోగులు, సిబ్బంది దురుసుగా ప్రవర్తిస్తున్నారు. ఇందుకు నిలువెత్తు నిదర్శనమే బుధవారం జరిగిన ఈ ఘటన. కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో ఓ రోగి సహాయకుడిని సెక్యూరిటీ సూపర్‌వైజర్ చిన్న విషయంపైనే చెంప చెళ్లుమనిపించారు. వివరాలు.. ఇటీవలే ఆసుపత్రిలో కొత్తగా ఏర్పాటు చేసిన ఇన్‌గేటు వద్ద నుంచి ఓ రోగి సహాయకుడు లోపలికి వచ్చాడు. పొరపాటో.. అత్యవసరమో అతడు బయటకు ఇన్‌గేట్‌లో వెళ్లేందుకు ప్రయత్నించాడు. దీంతో అతడి వాహనాన్ని సెక్యూరిటీ గార్డులు అడ్డుకున్నారు. దీంతో రోగి సహాయకుడు కొందరిని, మీకు అనుకూలమైన వారిని ఇన్‌గేట్ నుంచి బయటకు పంపుతున్నారని అన్నాడు. తనను మాత్రం ఎందుకు పంపించరని ప్రశ్నించారు. మళ్లీ ఆసుపత్రి చుట్టూ తిరిగి అవుట్‌గేటు ద్వారా బయటకు వెళ్లాలంటే కష్టంగా ఉందని, కనీసం క్యాజువాల్టీ రోడ్డు ద్వారానికి అనుమతి ఇవ్వాలని కోరారు. ఇంతలో మాటమాట పెరిగి రోగి సహాయకునిపై ఓ సెక్యూరిటీ సూపర్‌వైజర్ చెంప చెళ్లుమనిపించారు. దీంతో అక్కడ ఉన్న స్థానికులు నివ్వెరపోయారు. పోలీసులను మించి ప్రవర్తిస్తున్నారంటూ విమర్శించారు. అసలు ఇది ఆసుపత్రా.. లేక జైలా అంటూ చర్చించుకుంటున్నారు. ఈ ఘటనపై రోగుల బంధువులు, సహాయకులు, రోగులు మండిపడుతున్నారు. ఆపదలో వైద్యం కోసం వచ్చిన రోగి సహాయకులను కొట్టడం ఎంతవరకు సమంజసమని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇన్‌గేట్ ద్వారా బయటకు వెళ్లాలంటే చుట్టూ తిరిగి అవుట్ గేటు ద్వారా అంత దూరం వెళ్లి బయటకు వెళ్లాల్సి వస్తుందని వారు ప్రశ్నిస్తున్నారు. ఈ వీడియో హాస్పిటల్ గ్రూపులో వైరల్‌గా మారింది. ఉన్నతాధికారులు స్పందించి సదరు ఉద్యోగిపై చర్యలు తీసుకొని రోగులు, వారి బంధువులకు న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు.

హామీలకు కూటమి ప్రభుత్వం వెన్నుపోటు

● పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి
● చెన్నమ్మ కూడలిలో వైసీపీ నిరసన ర్యాలీ



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్నమాజీ ఎమ్మెల్యే కాటసాని

కల్లూరు, జూన్ 4(ఆంధ్రజ్యోతి): సూపర్ సిక్స్ హామీలకు కూటమి ప్రభుత్వ వెన్నుపోటు పొడిచిందని నంద్యాల జిల్లా వైసీపీ అధ్యక్షుడు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై వెన్నుపోటు దినంగా కాటసాని ఆధ్వర్యంలో చెన్నమ్మకూడలి మీదుగా కల్లూరు తసీల్దార్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్‌సిక్స్ హామీలు అమలు చేయకుండా కక్షపూరిత రాజకీయాలతో కాలయాపన చేస్తున్న సీఎం చంద్రబాబుకు కనువిప్పు కలిగేలా నినదిద్దామని అన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం రాకతో రాష్ట్రంలో అన్నిరంగాలు నిర్వీర్యమయ్యాయన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు, రైతులు, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు చేయడంతో శాంతిభద్రతలు లోపించాయని మహిళలు, బాలికలు, దళితులకు రక్షణ కరువైందన్నారు. ప్రజల పక్షాన రాబోయే రోజుల్లో ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. అనంతరం తసీల్దారు కే.ఆంజనేయులకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో మేయర్ బీవై. రామయ్య, డిప్యూటీ మేయర్ ఎస్.రేణుక, కార్పొరేటర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వీబీసీ పరిశ్రమను తెరిపించాలి: సీఐటీయూ

కర్నూలు న్యూసిటీ, జూన్ 4(ఆంధ్రజ్యోతి): కార్బయిడ్ (వీబీసీ) పరిశ్రమను తెరిపిం చాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు డి.గౌస్‌దేశాయ్ డిమాండ్ చేశారు. బుధవారం కేకే భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కర్నూలు మండలం దిన్నెదేవరపాడు గ్రామ పంచాయతీలో ఉన్న కార్బయిడ్ పరిశ్రమను తక్షణమే తెరిపించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు రూ.7కోట్ల పీఎఫ్ బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. 2018 నుంచి పరిశ్రమ మూతపడటంతో కార్మికులు రోడ్డున పడ్డారన్నారు. కలెక్టర్ జోక్యం చేసుకుని కార్మికులకు రావాల్సిన బకాయిలు చెల్లించేలా యాజమాన్యంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. నాయకులు లక్ష్మన్న, భాస్కర్‌రెడ్డి, ఆదిశేషన్న పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గౌస్‌దేశాయ్

భయపెడుతున్న జూన్

- విద్యార్థుల తల్లిదండ్రులపై మోయలేని భారం
- ప్రైవేటు పాఠశాలల దోపిడీ
- పెరిగిన ఫీజులు, పుస్తకాల ధరలు



ఆదోని, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 12న పాఠశాలలు పునఃప్రారంభమవుతున్నాయి. దీంతో విద్యార్థుల తల్లిదండ్రుల్లో దడ మొదలైంది. ఫీజులు, పుస్తకాలు, యూనిఫాం, బ్యాగులు ఇతర సామగ్రి కొనాలంటే తల్లిదండ్రులకు చుక్కలు కనిపిస్తున్నాయి. పాఠశాలలపై నియంత్రణ లేకపోవడంతో ఫీజుల భారం పెరిగింది.

ఏడాది సంపాదనంతా బడికే..

ప్రైవేటు పాఠశాలల్లో పిల్లలను చదివించాలంటే పేద, మధ్యతరగతి కుటుంబాల తల్లిదండ్రులు ఏడాది సంపాదనంతే ఖర్చు చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి సంవత్సరం స్కూలు ఫీజులు పెచుతున్నారని వాపోతున్నారు.

కుటుంబంపై రూ.లక్షల్లో భారం

కుంటుంబలో ఇద్దరు విద్యార్థులుంటే అంతే. దాదాపు రూ.లక్ష వరకు భారం పడుతోంది. కేవలం పిల్లల స్కూలు ఫీజులకే ఒక్కొక్కరికి రూ.50 వేలకు పైగానే ఖర్చు చేయాల్సి వస్తుందోని తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. పదో తరగతి పూర్తిచేసిన విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనపడుతున్నారు.. ప్రైవేటు కాలేజీలో ఇంటర్మీడియట్ చేర్పిందుకు రూ.లక్ష నుంచి రూ.1.5లక్షల వరకు అవుతోంది. ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలలపై నియంత్రణ విధించాలని కోరుతున్నారు.

పుస్తకాలు, యూనిఫాం, బస్సు ఫీజులు..



ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు సాధారణ ఫీజుతో పాటు డొనేషన్లు, బస్సు చార్జీలు, యూని ఫాం, పుస్తకాల రూపంలో విద్యార్థుల తల్లిదం డ్రులపై అదనపు భారం మోపుతోంది. ఇవన్నీ తమ పాఠశాలలోనే కొనాలన్న నిబంధన విధి స్తుండటతో తల్లిదండ్రులు విధిలేని పరిస్థితుల్లో అదనంగా రూ.10వేల వరకు చెల్లిస్తున్నారు.

హెచ్‌ఎంలుగా పదోన్నతి

చిప్పగిరి, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నలుగురు ఉపాధ్యాయులకు హెచ్‌ఎంలుగా పదోతన్నతి లభించింది. బుధవారంవారు బాధ్యతలు స్వీకరించారు. భీమలింగప్ప రామదుర్గం ఉన్నత పాఠశాలకు, ఫరూక్ మద్దికేర నుంచి నాంచర్ల ఉన్నత పాఠశాలకు, దేశాయ్ దేగులపాడుకు, ఏకాంబరం నెమకల్ పాఠశాలలకు హెచ్‌ఎంలుగా వచ్చారు. హెచ్‌ఎంలు బాధ్యత చేపట్టడంతో విద్యార్థులు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మావోయిస్టు లలిత సంస్మరణ సభ



నివాళి అర్పిస్తున్న గిడ్డయ్య, దళిత సంఘం నాయకులు

ఆస్పరి, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం నారాయణపూర్ అడవుల్లో పోలీసు ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన ములుగుందం గ్రామానికి చెందిన మావోయిస్టు లలిత అలియాస్ సంగీత సంస్మరణ సభను అమరుల బంధు మిత్రుల సంఘం బుధవారం నిర్వహించింది. సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గిడ్డయ్య, దళిత సంఘాల నాయకులు ఆమెకు నివాళి అర్పించారు. పలు విప్లవ, ప్రజా సంఘాల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మావోయిస్టు ఉద్యమంలో ఆమె కృషిని గుర్తు చేసుకున్నారు.

శుభ్రమైన ఆహారాన్ని ఇవ్వాలి

వెల్దుర్తి, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు శుభ్రమైన, నాణ్యతతో ఉండే ఆహారాన్ని ఇవ్వాలని ఎంఈవో-2 రమేశ్ సూచించారు. బుధవారం వెల్దుర్తి ఎమ్మార్సీ భవనంలో మధ్యాహ్న భోజన వంట ఏజెన్సీలు, హెల్పర్లకు ట్రైనర్ ఎస్తేరమ్మ ఆధ్వర్యంలో ఒక రోజు శిక్షణ నిర్వహించారు. ప్రభుత్వం 'డొక్కా సీతమ్మ' మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు ప్రభుత్వం భోజనాన్ని అందిస్తోందన్నారు. మెనూ పాటించాలని సూచించారు. అనంతరం ఆరు రోజుల మెనూ వంటల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు.

ఏడాది పాలనపై సంబరాలు



సంబరాలు చేసుకుంటున్న టీడీపీ నాయకులు

మద్దికెర, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): టీడీపీ ప్రభుత్వం ఏర్పాటై, ఏడాది పూర్తయిన సందర్భంగా బుధవారం ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గూడూరు ధనుంజయుడు, తాలుకా తెలుగు యువత ఉపాధ్యక్షుడు ఈడిగ చంద్రశేఖర్ గౌడ్, ఎమ్మార్పీఎస్ నాయకుడు పారా రాఘవేంద్ర ఆధర్వంలో సంబరాలు చేసుకున్నారు. టీడీపీ వచ్చాక ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతికి తావు లేదని, వైసీపీ చేపట్టిన వెన్నుపోటు దినం జగన్‌కే వర్తిస్తుందన్నారు. గతంలో కాంగ్రెస్‌కు వెన్నుపోటు పొడిచి సొంత పార్టీనే ఏర్పాటు చేశారన్నారు. ఆనంద్‌కుమార్, పెద్ద వీరన్న, వీరేష్, గడ్డం మల్లికార్జున, హరినాథ్‌గౌౙడ్ తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ వేరుశనగ విత్తనాల పంపిణీ



రైతులకు విత్తనాలను పంపిణీ చేస్తున్న సర్పంచ్

వెల్దుర్తి, జూన్ 4(ఆంధ్రజ్యోతి): రైతులకు రాయితీ వేరుశనగ విత్తనాలను బోగోలు గ్రామంలో సర్పంచ్ అమర్‌నాథ్‌గౌడ్ బుధవారం పంపిణీ చేశారు. గ్రామానికి 100 క్వింటాళ్ల విత్తనాలు మంజూరయ్యాన్నారు. కార్యదర్శి రామాంజనేయులు, అగ్రికల్చర్ సిబ్బంది భువనేశ్వరి, మధులు పాల్గొన్నారు.

టీబీ నిర్మూలనే ధ్యేయం

వెల్దుర్తి, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): టీబీ నిర్మూలనే ధ్యేయమని, దీనిపై అవగాహన కల్పిస్తున్నట్లు నోడల్ అధికారి రఘురామ్ అన్నారు. బుధవారం వెల్దుర్తి ఆయుష్మాన్ మందిర్‌లో టీబీ ముక్త అభియాన్ నిర్వహించారు. క్షయ వ్యాధిరహిత భారతదేశ లక్ష్యంతో 'క్షయను మనం అంతం చేయగలం'పై వంద రోజుల ప్రణాళికలో పరీక్షలు, చికిత్స అందిస్తున్నామన్నారు.హెచ్‌ఐవీ టీబీ బాధితులతో ఉండేవారు, షుగర్ వ్యాధి గ్రస్తులను, పొగ తాగేవారు, మద్యం త్రాగేవారు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, భిక్షాటన చేసేవారు, వ్యాధి నిరోధకశక్తి తక్కువ ఉన్నవారు పరీక్షలు చేయించుకోవాలన్నారు.

టీబీ విషయంలో ఆందోళ వద్దు

దేవనకొండ, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): టీబీ బాధితులు ఆందోళన చెందవద్దని వైద్యాధికారి వెంకటేశ్వర్లు సూచించారు. ముక్త భారత్ వంద రోజుల కార్యక్రమంలో భాగంగా మండలంలోని పి.కోటకొండ గ్రామంలో టీబీ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం ఉన్నవారికి గళ్ల పరీక్షలు చేసి, క్షయను నిర్ధారిస్తామన్నారు. 6 నెలలపాటు ఉచితంగా మందులు అందజేసి, బాధితులకు నెలకు రూ.వెయ్యి ఇస్తామన్నారు. హెచ్‌ఏవో రంగస్వామి, సూపర్‌వైజరు వీరన్న, గ్రామస్తులు లింగన్న పాల్గొన్నారు.

విగ్రహ ఏర్పాటుకు అనుమతివ్వాలి

ఆలూరు, జూన్4(ఆంధ్రజ్యోతి): మరకట్టు గ్రామ కంఠంలో రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని గ్రామస్థులు ఎంపీడీవో మద్దిలేటిస్వామికి విన్నవించారు. వివాదాలు రాకుండా అక్కడ ఉన్న బంకును తొలగించాలని కోరారు

చంద్రబాబు రైతు పక్షపాతి

- ఎమ్మెల్యే శ్యాంబాబు.. రైతులకు విత్తనాలు పంపిణీ



విత్తనాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శ్యాంబాబు

పత్తికొండ, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు రైతుపక్షపాతి అని ఎమ్మెల్యే శ్యాంబాబు అన్నారు. బుధవారం మండలంలోని పందికోన గ్రామంలో వ్యవసాయ సంచాలకుడు మోహన్‌విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో సబ్సిడీ వేరుశనగ విత్తనాలను పంపిణీచేశారు. ఈఏడాది ముం దస్తు వర్షాలతో భూములు పదునుకావడంతో రైతుల అవస రాన్ని గమనించి సబ్సిడీ విత్తనాలను అందజేస్తున్నా మన్నారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు వందశాతం రాయితీతో విత్తనాలను ప్రభుత్వ పంపిణీచేస్తుందన్నారు. హంద్రీ కాలువ విస్తరణతో రాకపోకలకు ఇబ్బందులు వస్తున్నా యని గ్రామస్థులు తన దృష్టికి తెచ్చారని కాంట్రాక్టర్‌తో మాట్లాడి రక్షణవలయాలను ఏర్పాటుచేయిస్తా మన్నారు. సర్పంచ్ మంజుల, టీడీపీ నాయకులు సాంబశివారెడ్డి, రామానాయుడు, కడవలసుధాకర్, చెన్నంనాయుడు, లోక్‌నాథ్, వ్యవసాదికారి వెంకటరాముడు, ఏఈవోలు రియాజ్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

సుభిక్ష పాలన అందించాం

రాష్ట్ర ప్రజలు సుభిక్ష పాలన అందించామని ఎమ్మెల్యే శ్యాంబాబు అన్నారు. రాష్ట్రంలో టీడీపీ అధికారం చేపట్టి ఏడాదిపూర్తయిన సందర్భంగా ఎమ్మెల్యే కేక్ కట్‌చేశారు.

హామీలను విస్మరించిన ప్రభుత్వం

- మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి

పత్తికొండ టౌన్ , జూన్ 4 (ఆంధ్రజ్యోతి): టీడీపీ ప్రభుత్వం హామీల అమలును విస్మరించిదని మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి ఆరోపించారు. బుధవారం పత్తికొండలో వైసీపీ నాయకులు నాలుగు స్తంబాలకు కూడలి వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు. ఏడాదైనా సూపర్‌సిక్స్ పథకాలను అమలు చేయకపోవడం శోచనీయమన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమాని మరచి, రెడ్‌బుక్ రాజ్యంగంతో వైసీపీ నేతలను, కార్యకర్తలను టార్గెట్ చేసి హింసిస్తూ, ఆరాచకపాలన సాగిస్తున్నారన్నారు. చంద్రబాబు పాలనపై ఏడాదిలోనే ప్రజా వ్యతిరేకత వచ్చిందన్నారు. అనంతరం ఆర్డీవో భరత్‌నాయక్‌కు వినతిపత్రం ఇచ్చారు. ప్రదీప్‌రెడ్డి, మాజీ ఎంపీపీ నాగరత్నమ్మ, శ్రీరంగడు, ఎంపీపీలు నారాయణదాసు, వెంకట్రామిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు ఉరుకుందమ్మ, సుభాషిణి, పత్తికొండ సర్పంచు కవిత పాల్గొన్నారు.

కలెక్టర్ దృష్టికి వంతెన సమస్య



వంతెనను పరిశీలిస్తున్న టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్

హాలహర్వి, జూన్4(ఆంధ్రజ్యోతి): మండలంలోని చింతకుంట ఆగిపోయిన వంతెన పూర్తి చచేసేందుకు కలెక్టర్ దృష్టికి తీసుకెళతానని టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ అన్నారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు వంతెనను పరిశీలించి, అధికారులతో మాట్లాడారు. పనులు వేగవంతం చేసి వంతెన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

విత్తనాల కోసం నమోదు చేసుకోవాలి

తుగ్గలి, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): రైతులు సబ్సిడీ విత్తనాల మంజూరు కోసం ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని ఏవో పవన్ కుమార్ సూచించారు. బుధవారం మండలంలోని తుగ్గలి, ఇతర గ్రామాల రైతు సేవా కేంద్రాలను తనిఖీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ కింద మేలురకం వేరుశనగ విత్తనాలు అందిస్తుందని వీటితో అధిక దిగుబడి వస్తుందన్నారు. వీటితో పాటు కంది, సజ్జ, మినుములు కూడా మండలానికి వచ్చాయన్నారు. వర్షాలు బాగా కురసి, పొలం పదునెక్కిన అనంతరమే విత్తనాలు వేయాలని సూచించారు.

రుణాలు ఇవ్వాలి

తుగ్గలి, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): సొసైటీల అభివృద్ధికిరుణాలు మంజూరు చేయాలని కేడీసీసీ బ్యాంకు చీఫ్ మేనేజర్ సింగం శ్రీనివాసులు, మారెళ్ల సొసైటీ సీఈవో మనోహర్ నాయుడు అన్నారు. బుధవారం కర్నూలులో కేంద్ర సహకార సంఘం బ్యాంకు సీఈవోగా బాధ్యతలు చేపట్టిన రామాంజనేయులును వీరు సన్మానించి, తమ సొసైటీలోని సమస్యలను తెలియజేశారు. రైతులకు గతంలోమాదిరి రుణాలతో పాటు వ్యవసాయ పనిముట్లు ఇవ్వాలని కోరామన్నారు. స్పందించిన సీఈవో సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు.

దోమలను నిర్మూలించాలి

హొళగుంద, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): దోమలను నిర్మూలిస్తేనే మలేరియా నివారణ సాధ్యమని హొళగుంద పీహెచ్‌సీ వైద్యాధికారి బిందు మాధవి అన్నారు. బుధవారం హోగుందలో ర్యాలీ నిర్వహించారు. ఈనెల 30వ తేదీ వరకు మలేరియా మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సీహెచ్‌వో చంద్రశేఖర్, వైద్య సిబ్బంది మంగమ్మ, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

విముక్తి లభించిన రోజు

తుగ్గలి, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి నుంచి ప్రజలకు విముక్తి కలిగిన రోజు జూన్ 4 అని టీడీపీ నాయలు తిరుపాల్ నాయుడు, వెంకటరాముడు చౌదరి, వెంకటేశ్, వెంకటస్వామి అన్నారు. బుధవారం తుగ్గలిలో మాట్లాడుతూ గతేడాది ఇదే రోజున ఆంధ్రప్రదేశ్ ప్రజలు చరిత్రను తిరగరాశారన్నారు.

వేగవంతం చేయాలి

మద్దికెర, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): చౌక దుకాణాల్లో లబ్ధిదారులకు రేషన్ బియ్యం పంపిణీని వేగవంతం చేయాలని తహసీల్దార్ హుశేన్‌సాహేబ్ సూచించారు. బుధవారం ఎం.అగ్రహారం, మద్దికెర గ్రామాల్లోని చౌకదుకాణాలను పరిశీలించారు. దుకాణాన్ని ఉదయం, సాయంత్రం క్రమం తప్పకుండా తెరవాలని, కొలతల్లో తేడా లేకుండా సక్రమంగా అందించాలన్నారు. 65ఏళ్లు దాటిన వృద్ధులకు, దివ్యాంగులకు డీలర్లు ఇంటికి వెళ్లి రేషన్ అందించాలన్నారు. .

గ్రామాల్లో యోగా చేయాలి

హాలహర్వి, జూన్ 4(ఆంధ్రజ్యోతి): గ్రామాల ప్రజలు యోగా చేయాలని ఎంపీడీవో వరలక్ష్మి సూచించారు. బుధవారం మండలంలోని బాపురం సచివాలయంలో ఉపాధి కూలీలతో యోగా చేయించారు. అబ్దుల్లా అజీజ్, శ్రీవాణి, బాషా తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ప్రభుత్వంతోనే సుపరిపాలన

- ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్



మాట్లాడుతున్న వీరభద్రగౌడ్

ఆలూరు, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): టీడీపీ ప్రభుత్వంతోనే సుపరిపాలన సాధ్యమని ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ జగన్ డ్రామాలను ప్రజలు నమ్మరని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సీఎం చంద్రబాబు అమలు చేస్తారన్నారు. జగన్ తన ఉనికి కోసమే, కుంభకోణాల నుంచి ప్రజల దృష్టి మరల్చేందకుఏపీ వెన్నుపోటు నిరసన చేస్తున్నారని ఆరోపించారు. సొంత బాబాయిని హత్యచేసిన వారిని కాపాడలేదా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే విరుపాక్షి చేసిన ఆరోపణల్లో వాస్తవాలు లేవన్నారు. సమావేశంలో బీజేపీ ఇన్‌చార్జి వెంకటరాముడు, టీడీపీ నాయకులు నీలకంఠ, నేమకల్ రవి, కొమ్ము రామాంజినేయులు, గుండన్న, ముద్దురంగ, గూళ్యం రామాంజినేయులు, కొమ్మురాజు, రాముయాదవ్, హనుమప్ప, అంజిరెడ్డి, వీరేష్ పాల్గొన్నారు.

క్రీడాకారులకు కలెక్టర్ అభినందన



క్రీడాకారులతో కలెక్టర్ రంజిత్ బాషా

ఆస్పరి, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): పవర్ లిఫ్టింగ్‌లో ప్రతిభ చూపిన క్రీడాకారులను కలెక్టర్ రంజిత్‌బాషా అభినందించారు. ప్రకాశం జిల్లా ఒంగోలులో జూన్ 2వ తేదీ వరకు నిర్వహించిన 12 ఏపీ రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ పోటీల్లో 52 క్యాటగిరి విభాగంలో కర్నూలు జిల్లా క్రీడాకా రులు వెండి పతకాలను కైవశం చేసుకు న్నారు. టీం లీడర్ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో కర్నూలులో కలెక్టర్‌ను కలిశారు. కలెక్టర్ మాట్లాడుతూ మర్ని పోటీల్లో పాల్గొని జిల్లాకు గుర్తింపు తీసుకురావాలని కోరారు. అనంతరం క్రీడాకారులను సర్టిఫికెట్లు అందజేశారు.

విద్యుత్ తీగలు చోరీ



మోటార్ వద్ద బాధిత రైతులు

హొళగుంద, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): తమ పొలాలలోని మోటార్ల విద్యుత్ తీగలు చోరీకి గురైనట్లు రైతు సంఘం నాయకుడు సింధువాళం కృష్ణయ్య, బాధిత రైతులు జెంజలి మల్లేష్, ఎల్లప్ప, సిద్దలింగ బుధవారం తెలిపారు. బాధితుల కథనం మేరకు.. ఎల్ఎల్‌సీ 56వ డిస్ట్రిబ్యూషన్ పాయింట్ వద్ద ఉన్న సర్వే నెంబర్ 730లో సూమారు వంద ఎకరాలకు పైగా పొలాలున్నాయి. వీటిని అమర్చిన మోటార్ల విద్యుత్ తీగలు, స్టార్టర్లను కొందరు వ్యక్తులు మూడు రోజుల క్రితం అపహరించారని, వీటి విలువ సూమారు రూ.2 లక్షలకుపైగా ఉంటుందని అన్నారు.

చివరి దశకు ఉపాధ్యాయుల బదిలీలు



వెబ్ ఆప్షన్ ఇస్తున్న ఉపాధ్యాయులు

ఆదోని అగ్రికల్చర్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): నియోజవర్గానికి చెందిన ఉపాధ్యాయుల బదిలీలు చివరిదశకు చేరాయి. ఇప్పటికే సీనియర్ స్కూల్ అసిస్టెంట్లకు గ్రేడ్-3 హెచ్‌ఎంలుగా ప్రభుత్వం పదోన్నతి కల్పించింది. పాఠశాలల పునఃప్రారంభానికి సమయం సమీపిస్తుండడంతో బదిలీలను వేగవంతం చేసింది. ఎనిమిదేళ్లు ఒకే పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయులు తప్పని సరిగా బదిలీ కావాలని నిబంధనలు విధించింది. దీంతో దూర ప్రాంతాల్లో పనిచేసే వారు సమీపంలోని పాఠశాలల్లో చేరేందుకు వెబల్ ఆప్షన్లు ఇస్తున్నారు. యూనియన్, కార్యాలయాల్లో ఉపాధ్యాయులు బిజీగా ఉన్నారు. వెబ్ ఆప్షన్లు పూర్తికాగానే సీనియార్టీ ప్రకారం ప్రభుత్వం బదిలీలు చేయనుంది.

7న కల్యాణ మహోత్సవం

వెల్దుర్తి టౌన్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): మండంలోని పేరామల గ్రామం శ్రీలక్ష్మి భూదేవి సహిత చెన్నకేశవస్వామి కల్యాణాన్ని ఈ నెల 7న నిర్వహిస్తున్నట్లు బొంతల రామకృష్ణారెడ్డి, రమణమ్మ దంపతులు బుధవారం తెలిపారు. 6వ తేదీన విశేష పూజలు నిర్వహించి శనివారం 7వ తేదీ ఉదయం 12.05 గంటలకు కల్యాణం నిర్వహిస్తామన్నారు.

హామీలు నెరవేర్చడంలో విఫలం: ఎమ్మెల్యే

ఆలూరు, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): హామీలను నెరవేర్చడంలో టీడీపీ ప్రభుత్వం విఫలమైందని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి ఆరోపించారు. బుధవారం పట్టణంలో వైసీపీ కార్యకర్తలు, నాయకులు వెన్నుపోటు నిరసనలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ గోవింద్‌సింగ్‌కు వినతి పత్రం అందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా హామీలను ఎంతవరకు అమలు చేశారని ప్రశ్నించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీ ఏమైందని ప్రశ్నించారు. సూపర్‌సిక్స్ పథకాలు అమలను చేయకుండా ప్రజలను దగా చేశారని ఆరోపిం చారు. వైకుంఠం మల్లికార్జున, జనార్ధన్‌నాయుడు, కృష్ణమోహన్, జెడ్పీటీసీలు కిట్టు, దొరబాబు, మండల కన్వీనర్లు మారయ్య, మల్లికార్జున, లుమాంబ, రామిరెడ్డి, షఫీఉల్లా, నాయకులు సుంకర రామాంజనేయులు, గోవర్ధన్, చిన్న ఈరన్న, అరికెర వెంకటేష్, బాషా, భాస్కర్, అరికెర ఉరుకుందు, శ్రీనివాసులు, వీరేష్, శేషప్ప, నాగప్ప, మల్లికార్జున, గిరి, దర్గన్న తదితరులు పాల్గొన్నారు



ఆలూరులో ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే, కార్యకర్తలు

స్పందించారు.. గుంత పూడ్చారు.



గుంతను ఇలా పూడ్చివేశారు

మద్దికెర, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని మెయిన్‌బజార్ చర్చి వద్ద పైపులైన్ వేసేందుకు పంచాయతీ అధికాకారులు గుంత తీసి వదిలేశారని ఈ నెల 3న 'గుంతతో ముప్పు' శీర్షికన ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురితమైంది. ఇందుకు స్పందించిన పంచాయతీ కార్యదర్శి శివకుమార్ సిబ్బందిని పంపి గుంతను పూడ్చివేయించారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

వీధి లైట్లు వెలిగాయి

ఆలూరు, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): ఆలూరు-బళ్లారి రహదారిలో వీధిలైట్లు వెలగడం లేదని బుధవారం ఆంధ్రజ్యోతిలో 'అంధకారం' శీర్షికన కథనం ప్రచురితమైంది. ఇందుకు స్పందించిన పత్తికొండ డీఎల్‌పీవో వీరభద్రప్ప మరమ్మతులు చేయించాలని ఆలూరు డిప్యూటీ ఎంపీడీవో ప్రభాకర్‌రావును ఆదేశించారు. దీంతో సిబ్బందితే మరమ్మతులు చేయించి లైట్లను వెలిగించారు.



ఆలూరులో వెలుగుతున్న లైట్లు

సర్వేలో తక్కువ భూమి వస్తే ఆందోళన చెందొద్దు

ఆదోని సబ్ కలెక్టర్ మౌర్యభరద్వాజ్



మాట్లాడుతున్న ఆదోని సబ్ కలెక్టర్ మౌర్యభరద్వాజ్

గోనెగండ్ల, జూన్ 4(ఆంధ్రజ్యోతి): భూములను సర్వే చేసే సమయంలో ఒకరికి తక్కువ, మరొకరికి ఎక్కువ భూమి వచ్చిందని రైతులు ఆందోళన చెందవద్దని, అన్నింటిని సరిచేస్తామని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్యభరద్వాజ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని గంజహళ్లి, పెద్దనేలటూరు గ్రామాలలో జరుగుతున్న భూ రీసర్వే పనులకు గాను సబ్ కలెక్టర్ గ్రామ సభలు నిర్వహించారు. రైతులతో ఆయన మాట్లాడారు. రైతులు సమస్యలు తెలియజేశారు. రికార్డులను తనిఖీ చేశారు. గంజహళ్లి గ్రామంలో భూసర్వే పనులకు గాను ఆరుమంది సర్వేయర్లను ముగ్గురు వీఆర్వోలను నియమిస్తున్నామని, ప్రతి రోజు రైతుల సమక్షంలో భూ సర్వేలు చేస్తామని తెలిపారు. అలాగే పెద్దనేలటూరు గ్రామంలో రీసర్వే పనులను పరిశీలించారు. రైతుల నుంచి వినతులు స్వీకరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కుమారస్వామి, శ్రీనివాసరాజు, శిరీష, పలు గ్రామాల వీఆర్‌ఓలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

రేషన్ డోర్ డెలివరీలో జాప్యం చేయొద్దు: రేషన్ డీలర్లు వృద్ధులకు, దివ్యాంగులకు తప్పని సరిగా రేషన్‌ను డోర్ డెలివరీ చేయాలని, జాప్యం చేయొద్దని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్యభరద్వాజ్ రేషన్ డీలర్లుకు ఆదేశించారు. బుధవారం మండల పరిధిలోని హెచ్ కైరవాడిలోని 16వ రేషన్ షాపును సబ్ కలెక్టర్ తనిఖీ చేశారు. షాపుకు సంబంధించి రేషన్ కార్డుదారులు ఎంతమంది ఉన్నారని అడిగి తెలుసు కున్నారు. అలాగే ఇంతవరకు ఎంత మందికి రేషన్ పంపిణీ చేశారు. ఇంకా ఎంత మందికి రేషన్ పంపిణీ చేయాల్సి ఉంది? ఎందుకు ఆలస్యం అవుతుందని డీలర్‌ను ఆరా తీశారు. దివ్యాంగులకు, 65 ఏళ్ల నిండిన వృద్ధులకు ఎంత శాతం ఇంటికి వెళ్లి సరుకులు పంపిణీ చేశారని ప్రశ్నించారు. డీలర్ ఇప్పటి వరకు తక్కువ శాతం డోర్ డెలివరి చేసినం దుకు సబ్ కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. రేపటిలోగా వంద శాతం డోర్ డెలివరీ పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కుమారస్వామి, శ్రీనివాసరాజు, శిరీషా రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

అప్రూవల్ చేయించుకోండి

ఎమ్మిగనూరు, జూన్ 4(ఆంధ్రజ్యోతి): ఇళ్ల నిర్మాణాలకు అప్రూవల్ చేయించుకోవాలని కమిషనర్ గంగిరెడ్డి అన్నారు. బుధవారం కమిషనర్ గంగిరెడ్డి విలేకర్లతో మాట్లాడారు. ఇళ్ల నిర్మాణాల అప్రూవల్ కోసం దరఖాస్తు చేసుకున్న భవన యజమానులకు తమ దరఖాస్తులు షాట్‌ఫాల్‌లో ఉన్న విషయం మున్సిపల్ లైసెన్స్ ఇంజనీర్లు చెప్పకపోవటంతో మున్సిపాలిటీకి దాదాపు రూ. 16.50లక్షలు ఆదాయం గండి పడిందన్నారు. వెంటనే లైసెన్స్ ఇంజనీర్లు తమ లాగిన్‌లో ఉన్న షాట్ ఫాల్ దరఖాస్తుదారుల నుంచి పూర్తిస్థాయిలో ఫీజులు వసూలు చేసి అప్రూవల్ చేసుకునేలా చూడాలన్నారు. లేని పక్షంలో శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

సముచితస్థానం కల్పించాలి: ఎమ్మార్పీఎస్

ఎమ్మిగనూరు, జూన్ 4(ఆంధ్రజ్యోతి): నామినేటెడ్ పదవుల్లో బుడగజంగాలకు, మాదిగలకు, మాలలకు సముచితస్థానం కల్పించాలని ఎమ్మార్పీస్ రాష్ట్ర నాయకుడు ఆనంద్ చైతన్య అన్నారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. 1992లో అప్పటి ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డి, 2014లో ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి మాదిగలకు ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గంలో వైస్‌చెర్మన్ పదవి కేటాయించారని గుర్తుచేశారు. ప్రస్తుతం మాత్రం ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి ఉన్నప్పటికి మాదిగలకు వైస్‌చైర్మన్ పదవి కేటాయించకపోవటం శోచనీయమన్నారు. నామినేటెడ్ పదవుల్లో సముచితస్థానం కల్పించాలని కోరారు. సమావేశంలో నాయకులు దస్తగిరి, ప్రకాశం పాల్గొన్నారు.

మఠానికి రూ.లక్ష విరాళం

మంత్రాలయం, జూన్ 4(ఆంధ్రజ్యోతి): రాఘవేంద్రస్వామి మఠానికి కర్నూలు పట్టణానికి చెందిన సీ లక్ష్మీపతి అనేభక్తుడు రూ. లక్ష దైనందిక సంపూర్ణ సేవకు విరాళంగా ఇచ్చినట్లు ఏఏఓ మాధవశెట్టి తెలిపారు. బుధవారం దాత కుటుంబ సమేతంగా రాఘవేంద్ర స్వామిని దర్శించుకుని రూ. లక్ష నగదు రూపంలో విరాళంగా ఇచ్చారు. దాత కుటుంబాన్ని పీఠాధిపతి ఆశీర్వదించారు. కార్యక్రమంలో మఠం మేనేజర్లు ఎస్‌కే శ్రీనివాసరావు, వెంకటేష్ జోషి, సురేష్ కోణాపూర్, జేపీ స్వామి, శ్రీపాధ ఆచార్ పాల్గొన్నారు.

సర్పాల సయ్యాట

గోనెగండ్ల, జూన్ 4(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని ఐరన్‌బండ గ్రామంలో బుధవారం మధ్యాహ్నం ఎన్నెకండ్లకు వెళ్లే గ్రామ శివార్లలో సర్పాలు సయ్యాటలాడాయి. దాదాపు గంట పాటు రెండు సర్పాలు సయ్యాట ఆడాయి. గంట తరువాత చెట్ల పొదలలోకి వెళ్లిపోయాయి. గ్రామస్థులు, యువకులు తమ సెల్ ఫోన్‌లో వీడియో తీసుకున్నారు.



ఐరన్‌బండలో సయ్యాట ఆడుతున్న సర్పాలు

బక్రీద్‌ను ప్రశాంతంగా జరుపుకోవాలి: డీఎస్పీ



మాట్లాడుతున్న డీఎస్పీ ఉపేంద్రబాబు

ఎమ్మిగనూరు టౌన్, జూన్ 4(ఆంధ్రజ్యోతి): బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని డీఎస్పీ ఉపేంద్రబాబు సూచించారు. బుధవారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. డీఎస్పీ మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణం ప్రశాంతతకు మారు పేరు అన్నారు. అందరూ కలసి మెలసి పండుగను జరుపుకోవాలని అన్నారు. పండుగ సందర్భంగా జంతువులను కేవలం ప్రభుత్వ వైద్యుడు ధ్రువీకరించిన వాటిని మాత్రమే వధించాలని అన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో సీఐ శ్రీనివాసులు, ఎస్‌ఐ మధుసూదన్ రెడ్డి, తహసీల్దార్ శేషాఫణి, మునిసిపల్ కమిషనర్ గంగిరెడ్డి, మత పెద్దలు పాల్గొన్నారు.

కౌతాళం: కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల సహకారంతో బక్రీద్ పండుగను ప్రశాంతంగా జరుపుకుందామని కౌతాళం సీఐ అశోక్ కుమార్ అన్నారు. బుధవారం పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ అధ్యక్షతన పీస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో గ్రామ సర్పంచ్ పాల్‌దినకరన్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గుడికంబాలి ఆనంద్, విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి మారుతి మోహన్, ముస్లిం పెద్దలు ఖాజాహుసేన్, లడ్డు ఖాదర్, బాపురం వీరభద్రయ్య శెట్టి, గ్రామ పెద్దలు, సమ్మద్, రామకృష్ణ ఖాజా హుసేన్, శేక్షావలి పాల్గొన్నారు.

ప్రజల దృష్టి మళ్లించేందుకే వెన్నుపోటు డ్రామా

● ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి
● పట్టణంలో సీసీ రోడ్లు ప్రారంభం

ఎమ్మిగనూరు, జూన్4(ఆంధ్రజ్యోతి): వైసీపీ హయాంలో జరిగిన అవినీతి నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికే వెన్నుపోటు డ్రామా మొదలు పెట్టారని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి విమర్శించారు. బుధవారం పట్టణంలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. వెన్నుపోటుకు.. గొడ్డలి పోటుకు పెటెంట్ వైఎస్ జగన్ రెడ్డి అని అన్నారు. రక్తసంబంధానికి ఎవరు వెన్నుపోటు పొడిచారో ప్రజలకు తెలుసన్నారు. పేదల కడుపు నింపే అన్నక్యాంటిన్లను రద్దుచేసి రాక్షస ఆనందం పొందారన్నారు. కాంగ్రెస్ పార్టీని అడ్డుపెట్టుకొని లక్షల కోట్లు సంపాదించి ఆపార్టీకి వెన్నుపోటు పొడిచిన ఘనుడు జగన్ అన్నారు. వైసీపీ గెలిచిన తొలి ఏడాదిలో పది శాతం హామీలుకూడా అమలు చేయలేదని, కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే 70 శాతం హామీలు అమలు చేశామన్నారు. గత ఐదేళ్లలో వైసీపీ 85 శాతం హామీలకు ఎగనామం పెట్టారన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సబ్ ప్లాన్ లక్షల కోట్ల నిధులను దారి మళ్లించి సామాజిక న్యాయానికి వెన్నుపోటు పొడిచిన నాయకుడు జగన్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో నాయకులు కురువ మల్లయ్య, రామదాసు గౌడ్, సుందరరాజు, మిఠాయి నరసింహులు, శాబీర్,రామకృష్ణ, రంగస్వామి, తురేగల్ నజీర్, దేవేంద్ర,వీరేంద్ర, బచ్చాల రంగన్న, వాహీద్‌లు పాల్గొన్నారు.

సీసీ రోడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే: ఎమ్మిగనూరు పట్టణంలోని ఆయా వార్డుల్లో రూ. 45లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి, జనసేన నాయకురాలు రేఖాగౌడ్ ప్రారంభించారు. ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో ఎమ్మెల్యేగా ఉన్న చెన్నకేశవరెడ్డి, వైసీపీ ఇన్‌చార్జీ బుట్టారేణుకలు నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి చేశారో చెప్పాలన్నారు. టెక్స్ టైల్‌పార్కు ఎందుకు అభివృద్ధి చేయలేదో చెప్పాలని ప్రశ్నించారు. పట్టణంలో ఇప్పటికి పలు వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించామన్నారు. వచ్చే నాలు గేళ్లలో ప్రతివార్డులో అభివృద్ధి పనులు చేపడతామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, మాజీ వైస్ చైర్మన్ కొండయ్య చౌదరి, వార్డు అధ్యక్షులు మహేంద్రబాబు, నాయకులు భాస్కర్ల చంద్రశేఖర్, భాస్కర్, మల్లెల ఆల్‌ఫ్రెడ్ రాజు, కౌన్సిలర్ రామదాసు గౌడ్, వాహీద్, బగుడే నాగరాజు, బచ్చాల రంగన్న, పెద్దరంగన్న, ఉరుకుంద, దేవేంద్ర, గాజుల సుధాకర్, రామకృష్ణనాయుడు, రంగస్వామి గౌడ్, కృష్ణ, ఈరన్న, అబ్దుల్, రామకృష్ణలు పాల్గొన్నారు.

ఆర్థిక నేరస్థుడు జగన్ రెడ్డే: రాఘవేంద్రరెడ్డి

మంత్రాలయం: రాష్ట్రాన్ని అభివృద్ధి చేయలేక, ప్రజలను వంచించి వెన్నుపోటు పొడిచింది.. ఆర్థిక నేరస్థుడు వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డినే అని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి ఆరోపించారు. బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 70 శాతం హామీలను నెరవేర్చిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందన్నారు. వైసీపీ కుంభ కోణాల నుంచి ప్రజాదృష్టి మళ్లించడానికే జగన్ ముఠా నాయకులు రోడ్లపైకి వచ్చి ఏవేవో మాయమాటలు చెబుతున్నారని పేర్కొన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో పది శాతం హామీలను కూడా అమలు చేయలేని ఆర్థిక నేరస్థుడు వెన్నుపోటుదారుడు జగనే అని అన్నారు.

వైసీపీ అరాచక పాలన నుంచి విముక్తి

గోనెగండ్ల: ఐదేళ్ల వైసీపీ అరాచక పాలన నుంచి రాష్ట్ర ప్రజలకు విముక్తి కలిగి నేటికి ఏడాది అవుతుందని టీఎన్‌ఎస్‌ఎఫ్ నాయకుడు రంగస్వామి నాయుడు అన్నారు. బుధవారం గోనెగండ్లలో ఎమ్మిగనూరు- కర్నూలు ప్రధాన రహదారిపై వైసీపీ వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. మాజీ సీఎం జగన్ చిన్నాన్న వైఎస్ వివేకానందరెడ్డిని గొడ్డలితో హత్య చేసినట్లు ప్రదర్శించారు. వైసీపీ ప్రభుత్వం చేసిన పలు అవినీతి పనులను గురించి వారు వివరించారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి



గోనెగండ్లలో వైఎస్ వివేకా హత్యను ప్రదర్శిస్తూ నిరసన తెలుపుతున్న టీడీపీ నాయకులు

కార్యక్రమంలో టీఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులు నాగరాజు, సందీప్‌నాయుడు, జయపాల్, వినోద్‌గౌడ్ , టీడీపీ నాయకులు బేతాబడేసా, రామాంజినేయులు, సత్యంస్వామి, నూరహమ్మద్, హెచ్ కైరవాడి ఎస్సీ సెల్ నాయకుడు పెద్దయ్య, బాబునాయుడు, లక్ష్మీకాంత్, రాజశేఖర్ ఆచారి, మునెప్ప, రంగస్వామి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వ కార్డుల పంపిణీ



టీడీపీ సభ్యత్వ కార్డులు అందజేస్తున్న నారాయణరెడ్డి

నందవరం, జూన్ 4(ఆంధ్రజ్యోతి): మండలంలోని హలహర్వి గ్రామ పంచాయతీలో టీడీపీ సభ్యత్వ కార్డులను కార్యకర్తలకు ఆ పార్టీ నాయకుడు, రైస్‌మిల్ అసోసియేషన్ నియోజకవర్గ అధ్యక్షుడు నారాయణరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం పంపిణీ చేశారు. గ్రామ పంచాయతీలో దాదాపు 1200మందికి టీడీపీ సభ్యత్వం కార్డులు అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ గ్రామ అధ్యక్షుడు ఎర్రన్న, జగన్నాథరెడ్డి, ప్రభుదాసు, ఏసోపు, హరి, గోవిందు, ఎర్రం నాయుడు, కాశీం, చిన్న దావీదు, రంగన్న తదితరులు పాల్గొన్నారు.

అధిక రేట్లకు విక్రయిస్తే దుకాణాలు సీజ్

మంత్రాలయం, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ఎరువులు, విత్తనాలు అధిక రేట్లకు విక్రయిస్తే సంబంధిత దుకాణాలను సీజ్ చేస్తామని ఏడీఏ మహమ్మద్ ఖాద్రీ హెచ్చరించారు. బుధవారం మండలంలోని మాధవరంలో పాండురంగ ట్రేడర్స్, మారుతీ ట్రేడర్స్ దుకాణాలను ఏఓ జీరా గణేష్‌తో కలిసి తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. మాధవరం సమీపంలోని కర్ణాటకకు వెళ్తున్న వివిధ లారీలను ఆపి సరుకుల వివరాలు, రికార్డులను తనిఖీ చేశారు. ఆంధ్ర నుంచి కర్ణాటకకు ఎరువులు తరలిస్తే లారీలను సీజ్ చేసి కేసునమోదు చేస్తామని హెచ్చరించారు. తనిఖీలో వెంకటేష్, భీమిరెడ్డి పాల్గొన్నారు.

దాస సాహిత్యంతో హిందూధర్మ వ్యాప్తికి కృషి



భజన మండలి మహిళలకు బహుమతులు అందజేస్తున్న హనుమేష్ ఆచార్

మంత్రాలయం, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): దాస సాహిత్యంతో హిందూధర్మ పరిరక్షణకు, వ్యాప్తికి ఎంతో దోహదపడుతుందని గురుసార్వభౌమ దాస సాహిత్య ప్రాజెక్టు నిర్వాహకులు హనుమేష్ ఆచార్ అన్నారు. బుధవారం పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థుల ఆధ్వర్యంలో ఆంధ్ర భజన మండలి రెండు రోజుల దాస సాహిత్య శిబిరం విజయవంతంగా ముగిసింది. సుప్రభాత, నగర సంకీర్తన, విజయదాసులు, పురంధర దాసుల సంకీర్తలను ఆలపించారు. ఇందులో విశేష ప్రతిభ కనబర్చిన భజన మండలి మహిళలకు బహుమతులు, పరిమళ ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో పద్మనాభ ఆచార్, డీఎం ఆనందరావు, జేపీ స్వామి, అచ్యుత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వాదీంధ్రతీర్థుల ఆరాధనోత్సవాలు

● వేలాదిగా పాల్గొన్న భక్తులు
● ఆకట్టుకున్న ప్రవచనాలు

మంత్రాలయం, జూన్ 4(ఆంధ్రజ్యోతి): రాఘవేంద్రస్వామి శిష్యులైన వాదీంద్రతీర్థుల ఆరాధనోత్సవాలు వైభవంగా నిర్వహించారు. బుధవారం మఠం పీఠాధిపతి సుబుధేంద్రతీర్థులు వాదేంద్రతీర్థుల బృందావనానికి మహాభిషేకం చేసి హారతులు ఇచ్చారు. అనంతరం బంగారు రథంపై స్వామివారి బృందావనం చిత్రపటాన్ని అధిష్టించి ఆలయ ప్రాంగణం చుట్టూ ఊరేగించారు. యాగశాలలో ఊంజలసేవ నిర్వహించి ప్రవచనాలు ఇచ్చారు. పీఠాధిపతులు భక్తులనుద్దేశించి మాట్లాడుతూ వాదీంద్రతీర్థులు తన గురువులైన రాఘవేంద్రస్వామిని ఎంతగానో అభిమానించే ప్రియశిష్యులుగా ఎన్నో గ్రంథాలు రచించి రాఘవేంద్రస్వామి బృందావనం పక్కనే వెలిశారని కొనియాడారు. పీఠాధిపతి భక్తులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఏఏవో మాధవ శెట్టి, మఠం మేనేజర్లు ఎస్‌కే శ్రీనివాసరావు, వెంకటేష్ జోషి, సురేష్ కోనాపూర్, సుజీంద్రాచార్, ఆనందతీర్థాచార్, గౌతమాచార్, శ్రీపతాచార్, డీఎం ఆనందరావు, జేపీ స్వామి, విజేంద్రాచార్, రవికులకర్ణి, వ్యాసరాజాచార్, వాధిరాజాచార్, హనుమేషాచార్, పద్మనాబాచార్ తదితరులు పాల్గొన్నారు.



వాదీంధ్రతీర్థుల బంగారు రథానికి హారతులు ఇస్తున్న పీఠాధిపతి



వాదీంధ్రతీర్థుల బృందావన ప్రతిమను బంగారు రథంపై ఊరేగిస్తున్న భక్తులు

అంతర పంటలతో రైతులకు లాభాలు: శాస్త్రవేత్త

మంత్రాలయం, జూన్ 4(ఆంధ్రజ్యోతి): ఖరీఫ్ పంటలు సాగుచేసే రైతులు అంతర పంటలను కూడా సాగు చేసుకుంటే అధిక లాభాలు వస్తాయని భారత మిల్లెట్ పరిశోధన సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ బీ సంగప్ప అన్నారు. బుధవారం వి తిమ్మాపురంలో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమం ఏఓ జీరా గణేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలు పాటించాలని కోరారు. ఖరీఫ్ సాగుచేసే ముందు మట్టి పరీక్షలు చేయించాలన్నారు. అదే విధంగా కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ వై మౌనిక మాట్లాడుతూ మిరప, ఉల్లి, పత్తి, కంది, శనగ వంటి పంటల సస్యరక్షణపై రైతులకు అవగాహన కల్పించారు. ఏడీఏ వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, విజయ్ పాల్గొన్నారు.

నాగలదిన్నెలో 'టీబీ ముక్త భారత్ అభియాన్'

నందవరం, జూన్ 4(ఆంధ్రజ్యోతి): మండలంలోని నాగలదిన్నె గ్రామంలో డాక్టర్ రేవతి ఆధ్వర్యంలో బుధవారం టీబీ ముక్త భారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మద్యపానం, దూమపానం చేసేవారికి, షుగర్ వ్యాధిగ్రస్తులకు, 60 ఏళ్ల పైబడిన వారికి టీబీ వ్యాధి పరీక్ష నిమిత్తం గళ్ల సేకరించారు. ఈ సందర్భంగా వ్యాధులపై అవగాహన కల్పించారు. క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. చికిత్స నిమిత్తం కొంతమందిని ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి రెఫర్ చేశారు. అంతకుముందు పోస్టర్ విడుదల చేశారు. కార్యక్రమంలో టీబీ సూపర్‌వైజర్ చాంద్‌బాష, మల్లికార్జున, సుశీలాబాయి, కళావతి, సిబ్బంది పాల్గొన్నారు.

వైసీపీకి ప్రజలే అండ

● ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి
● మంత్రాలయంలో వెన్నుపోటు దినం ర్యాలీ

మంత్రాలయం, జూన్ 4(ఆంధ్రజ్యోతి): గత ఎన్నికల్లో ముగ్గురు అగ్రనేతలు వచ్చి ప్రచారం చేసినా నన్ను ఓడించలేదని, ప్రజలే తనకు అండ అని, నన్ను ఏవీ చేయలేరని ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి అన్నారు. బుధవారం వైసీపీ అధిష్టానం పిలుపు మేరకు మంత్రాలయంలో వెన్నుపోటు దినం నిర్వహించారు. నాలుగు మండలాల నుంచి కార్యకర్తలు తరలివచ్చారు. ముందుగా రాఘవేంద్రస్వామికి, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం ప్రచార వాహనంపై నుంచి ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు చంద్రబాబు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయలేదని ఆరోపించారు. అందులో కేవలం రెండు మాత్రమే అమలు చేశారని, నాలుగు కూడా అమలు చేసే వరకు పోరాటం చేస్తామన్నారు. రౌడీషీటర్‌కు ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ రవికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, మంత్రాలయం, పెద్దకడుబూరు, కోసిగి, కౌతాళం మండలాల కన్వీనర్లు గురెడ్డి భీమిరెడ్డి, రామ్మోహన్ రెడ్డి, బెట్టప్పగౌడు, ప్రహ్లాదాచార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయని టీడీపీ: బుట్టా రేణుక

ఎమ్మిగనూరు టౌన్: ఇచ్చిన హామీలను అమలు చేయకుండా టీడీపీ ప్రభుత్వం ప్రజలను వెన్నుపోటు పొడిచిందని వైఎస్‌ఆర్‌సీపీ ఎమ్మిగనూరు నియోజక వర్గ ఇన్‌చార్జి బుట్టా రేణుక అన్నారు. వైఎస్‌ఆర్‌సీపీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పట్టణంలో వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని నిర్వహించారు. వైసీసీ కార్యాలయం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం డిప్యూటి తహసీల్దారు వీరభద్రకు వినతి పత్రం అందజేశారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్



తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి



ఎమ్మిగనూరులో ర్యాలీ నిర్వహిస్తున్న బుట్టా రేణుక

చేశారు. కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ రాష్ట్ర అధ్యక్షుడు రుద్రగౌడ్, వైసీపీ యువజన రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుట్టా ప్రతుల్, ఎర్రకోట జగన్ మోహన్‌రెడ్డి, బుట్టా నీలకంఠ, వైసీపీ పట్టణ ఉపాధ్యక్షుడు కొటకొండ నరసింహులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నందవరం: ఎమ్మిగనూరులో వైసీపీ చేపట్టిన వెన్నుపోటు దినం కార్యక్రమానికి బుధవారం నందవరం నుంచి మండల కన్వీనర్ శివారెడ్డిగౌడు, ముగతి సర్పంచ్ విరుపాక్షిరెడ్డి, కనకవీడు లక్ష్మీకాంతరెడ్డి ఆధ్వర్యంలో వందలాది మంది కార్యకర్తలు బయలు దేరారు. నందవరం బస్టాండ్ నుంచి ర్యాలీగా వెళ్లారు. కార్యక్రమంలో నాయకులు రమేషప్పగౌడు, పూలచింత సురేష్‌గౌడు, ఎల్లారెడ్డి, దత్తత్రయగౌడు, ముగతి తారకరాముడు, తాత, మాల పంపయ్య, విశ్వనాథ్, శవాల బుజ్జి, కార్యకర్తలు పాల్గొన్నారు.

న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలి

● మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు నారాయణ
● కొనసాగుతున్న వర్కర్స్ సమ్మె

ఎమ్మిగనూరు టౌన్, జూన్ 4(ఆంధ్రజ్యోతి): మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల వేతనాలు, న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు నారాయణ డిమాండ్ చేశారు. రాష్ట్ర యూనియన్ పిలుపు మేరకు చేపట్టిన సమ్మె బుధవారానికి 29వ రోజుకు చేరింది. స్థానిక మున్సిపల్ కార్యాలయం నుంచి సోమప్ప సర్కిల్ , వైఎస్ఆర్ సర్కిల్ వరకు 'హలో ఇంజనీర్, చలో విజయవాడ' నినాదాలు చేసుకుంటూ మునిసిపల్ కార్యాలయం ఎదుట సమ్మెకు దిగారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ ఏళ్లగా ఇంజనీరింగ్ సెక్షన్‌లో వివిధ భాగాల్లో పని చేస్తూ చాలీచాలని జీతాలతో జీవనం సాగించడం కష్టమైందన్నారు. కనీస వేతనం, ప్రభుత్వ పథకాలు వర్తింపచేయాలని కోరారు. నీటి సరఫరా వీధి దీపాలు ఆపివేసి నిరవధిక సమ్మెలోకి వెళ్తామన్నారు. జరగబోయే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. కార్యక్రమంలో నరసప్ప, విజయ్‌కుమార్, శ్రీరాములు, పంపాపతి, సాయి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

బుట్టా రేణుక మద్దతు: సమ్మెకు వైఎస్‌ఆర్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బుట్టా రేణుక మద్దతు తెలిపారు. ఆమె మాట్లాడుతూ గత నెల రోజులుగా మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ చేస్తున్న సమ్మెకు మద్దతు ఇవ్వడానికి వచ్చానన్నారు. వర్కర్స్ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు

గోనెగండ్ల, జూన్ 4(ఆంధ్రజ్యోతి): బక్రీద్ పండుగను ముస్లింలు మత సామరస్యంతో ప్రశాంతంగా జరుపుకోవాలని అలా కాకుండా మత ద్వేషాలను రెచ్చకొట్టేవిధంగా అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మిగనూరు డివిజన్ డీఎస్పీ ఉపేంద్రబాబు హెచ్చరించారు. బుధవారం గోనెగండ్లలోని పోలీస్‌స్టేషన్ ప్రాంగణం హిందు, ముస్లిం పెద్దలతో సమావేశం ఏర్పాటు చేశారు. డీఎస్పీ ఉపేంద్రబాబు మాట్లాడుతూ ఈనెల 7న బక్రీద్‌ను ముస్లింలు ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు. సమావేశంలో సీఐ విజయభాస్కర్, మండలంలోని మత పెద్దలు పాల్గొన్నారు.

ఫ్యాక్షన్ గొడవలకు దూరంగా ఉండాలి

గోనెగండ్ల, జూన్ 4(ఆంధ్రజ్యోతి): ప్రజలు ఫ్యాక్షన్ గొడవలకు యువత దూరంగా ఉండాలని తల్లిదండ్రులు తమ పిల్లలకు మంచి చదువులు చదివించుకోవాలని గోనెగండ్ల సీఐ విజయభాస్కర్ సూచించారు. బుధవారం నెరుడుప్ప గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పోలీసు చట్టాలు, కోర్టు, శిక్షలు తదితర వాటిపై అవగాహన కల్పించారు. ఇటీవల పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల గ్రామీణా ప్రాంతాలలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలు జరుగుతూ ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్ని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రేషన్ సక్రమంగా పంపిణీ చేయాలి

నందవరం, జూన్ 4(ఆంధ్రజ్యోతి): కార్డుదారులందరికీ రేషన్ సక్రమంగా పంపిణీ చేయాలని తహసీల్దార్ శ్రీనివాసులు సూచించారు. బుధవారం మండలంలోని ఇబ్రహిం పురం, కొట్టాల గ్రామాల్లోని డీలర్ షాపులను తనిఖీ చేశారు. ప్రజల నుంచి ఫిర్యాదు వస్తే ఉపేక్షించేదిలేదన్నారు. ఆయన వెంట వీఆర్వో కొండన్న, సోగునూరు లక్ష్మన్న పాల్గొన్నారు.